Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

ప్రజాశక్తి

Vol. 1, no. 14

(Sept. 16, 1942)

బెజవాడ, 1942

Record no. 683

Prajāśakti

Vol. 1, no. 14

(Sept. 16, 1942)

Bejavāḍa, 1942

Record no. 683

10 పేజీలు : 0-1-6

PRAJA SAKTI

Regd. No. M. 4486.

సంపాదక వర్గం :
మద్దుకూరి చంద్రశేఖరరావు
(సంపాదకుడు)
కంభంపాటి సత్యనారాయణ
పుచ్చలపల్లి సుందరయ్య
తుమ్మల వెంకటరామయ్య
చలసాని వాసుదేవరావు

ప్రజాశక్తి

అంతర్జాతీయ పార్టీశాఖ
భారత కమ్యూనిస్టుపార్టీ
ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 1 | బుధవారం 16-9-42 బెజవాడ | సంచిక 14

ప్రభుత్వం ప్రజలకు దూరమౌతోంది.

"సంప్రతింపుల కిక అవకాశం లేదు. బహిరంగమైన తిరుగుబాటు అని గాంధీజీచే వర్ణించబడిన పరిస్థితిలో సంప్రతింపు లెట్లు? కాంగ్రెసు కోరిన కోర్కెలు నెరవేర్చబడక పోతే సమిష్టి శాసనోల్లంఘనమంటూ బెదరించిన బెదరింపును అఖిల భారత కాంగ్రెసు కమిటీ యెప్పుడైతే అమోదించిందో, వెంటనే యిండియా ప్రభుత్వం దానిని అపుజేయుటకు ప్రతిక్రియలు తీసుకోవడంతప్ప మరొకమార్గం లేదు. ఆ కోర్కెలు నెరవేర్చబడవని వారికి చక్కగా తెలుసు."

అంటూ ఇండియా మంత్రి అమెరీ పార్లమెంటు సభలో ఒక లేబర్‌పార్టీ సభ్యు డడిగిన

మన రాజకీయాలు

ప్రశ్నకు జవాబిచ్చాడు. భారత దేశంలో అన్ని రాజకీయ పార్టీలు, భారత దేశంలోనే కాదు, ప్రపంచమంతటిలోను, బ్రిటిషు ప్రభుత్వం కాంగ్రెసు నాయకులతోను, యితర రాజకీయ పార్టీలతోను, సంప్రతింపులు జరిపి, జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించవలసిందని చేసే ఆందోళనకు జవాబిది: అమెరీ మాత్రమే కాదు, ప్రధాన మంత్రి చర్చిల్, అట్లీ- క్రిప్సు వంటి వారి అనుచరులు, పార్లమెంటులో యీ వైఖరినే ప్రదర్శించారు. మలయా, బర్మా దేశాల గుణపాఠం గడ్డకట్టిన యీ సామ్రాజ్యవాదుల వారి యేజెంట్ల బుఱ్ఱకెక్కడమే లేదు.

ఇటు ఇండియాలో వీరి బంట్లు కఠిన నిర్బంధ విధానమనే ఆజ్యంపోసి అరాజకాన్ని రెచ్చగొడు తున్నారు. డిల్లీ, బొంబాయి, బీహార్, సతారా, సాంథాల్ పరగణాలలో ప్రజలపై పోలీసులు తుపాకులు కాల్చారు. యు. పి. ప్రభుత్వం 7 జిల్లాలలో రు 2,75,320 మధ్య పరగణాల ప్రభుత్వం 7 జిల్లాలలో రు 2,93,000; బొంబాయి ప్రభుత్వం 4 జిల్లాలలో సుమారు రు 3 లక్షలు; బెంగాల్ ప్రభుత్వం ఒకజిల్లాలో రు 20,000 అసాం ప్రభుత్వం ఒక జిల్లాలో రు 13000 సాముదాయిక జరిమానాలు విధించాయి.

యు. పి. ప్రభుత్వం యీ క్రింది ప్రకటన చేసింది: "సాముదాయిక జరిమానాలవల్ల ఆస్తులనష్టం పూర్తిగా వసూలు కాకపోవచ్చు. అలా వసూలు కాని నష్టం పన్ను చెల్లించే అమాయక ప్రజలపై పడుతుంది. ఇందువల్ల కలిగే యిబ్బంది అల్లరులతో సంబంధంలేని జిల్లా వాసులందరిపైన పడుతుంది."

ఇలా వుంది బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నిరంకుశ తాండవం. ప్రభుత్వ విధానాన్ని ఖండించి జాతీయ వాంఛను బలపరచి నందుకు ప. గోదావరి, విశాఖపట్నం, కడప జిల్లా బోర్డులు, నెల్లూరు దిండిగల్‌మ్యునిసిపాలిటీలు, సూపర్సీడ్ చేయబడ్డాయి. అన్ని రాష్ట్రాలలోను ప్రముఖ కమ్యూనిష్టులను అరెస్టు చేస్తున్నారు. బెంగాల్‌లో సమ్మె చేసే విద్యార్థులు గడువుకాలంలో ప్రవేశించకపోతే వారు తొలగించబడతారని బెంగాల్ ప్రభుత్వం, యితర రాష్ట్ర ప్రభుత్వాల మాదిరిగానే, వార్నింగ్ యిచ్చింది. అరెస్టులకు, లాఠీఛార్జీలకు నిషేధపుటుత్తరువులకు, హద్దేలేకుండా పోతూంది.

అయితే ఈ నిర్బంధ విధానంవల్ల అరాజక చర్యలు అణగిపోవడం లేదు. మద్రాసులో విద్యార్థులు కాలేజీలకు తిరిగి వెళ్ళుతూంటే, అన్నామలై విద్యార్థులు, బెంగుళూరు విద్యార్థులూ సమ్మెలను తీవ్రతరం చేస్తున్నారు. ఉత్తర హిందూస్తానంలో కూడా ఒక ప్రదేశంలో అల్లరులు అణచివేయ బడుతూంటే మరొక ప్రదేశంలో ప్రారంభ మవుతున్నాయి. ఇంతేగాక ప్రభుత్వ విధానాన్ని సమర్థించే పార్టీలుగాని, ప్రజా నాయకులుగాని, యెవరూ లేరు. పైగా అన్ని పార్టీలవారు ప్రభుత్వ విధానాన్ని ఖండించుతున్నారు. జాతీయ నాయకుల విడుదలకై మలబారు రాష్ట్రమంతటా 6వ తేదీ నుంచి కమ్యూనిష్టుల యాజమాన్యాన తీవ్రమైన ఆందోళనసాగుతోంది. ఇతర రాష్ట్రాలలో కూడా బహిరంగ సభలు, ప్రదర్శనాలు జరుగుతున్నాయి. ముస్లింలీగు మినహా యితర ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు కలిసి, తక్షణమే జాతీయ ప్రభుత్వ స్థాపనకు పూనుకోవలసిందని బ్రిటిషు ప్రధాన మంత్రికి తంతినిచ్చారు, అ॥ భా॥ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ యొక్క కార్యదర్శి, ఎన్. ఎం. జోషి, బ్రిటిషు కార్మిక నాయకులకు విజ్ఞప్తి చేస్తూ భారత దేశ సమస్యను పరిష్కరించుటకు తీవ్ర కృషిచేయవలసిందనీ, జాతీయ నాయకులను విడిచిపెట్టి తాత్కాలిక జాతీయ ప్రభుత్వం స్థాపించబడేలాగు పాటుబడవలసిందనీ హెచ్చరించాడు. కలకత్తాలో సమావేశమైన భారత క్రైస్తవుల మహాసభ వెంటనే భారత దేశ స్వాతంత్ర్యాన్ని బ్రిటిషు ప్రభుత్వం ప్రకటించ వలసిందనీ, నిర్బంధ విధానాన్ని కట్టిపెట్టి ప్రధాన రాజకీయ పార్టీలతో జాతీయ ప్రభుత్వ స్థాపనకై సంప్రతింపులు జరపవలసిందనీ తీర్మానించింది. కలకత్తాలోనే సమావేశమైన యూరపియన్ ప్రముఖులు సహితం ఇట్టి తీర్మానమే చేశారు. "చర్చిల్ చేసిన ప్రకటనలో రాజనీతి యేమాత్రము లేకపోవుట విచారించదగిన విషయం. భారత దేశ మంతటిలోను అది తీవ్రమైన క్రోధాగ్ని కలిగించుతుంది" అని హిందూ మహాసభ నాయకులు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. అధికారాన్ని జాతీయ ప్రభుత్వానికి ట్రాన్స్‌ఫర్ చేయాలని కోరడంలో దేశం అంతా కాంగ్రెసు వెనకాల వున్నదని ఎన్. ఎం. జోషి చెప్పాడు.

"ఈ రోజున చర్చిల్ స్థానే మరొకరెవరూ రాజాలకపోతే, మహా విపత్తు సంభవిస్తుంది" అంటూ ఆజాద్ ముస్లిం నాయకులలో ఒకడైన హుమాయూన్ కబీర్ పలికాడు. చర్చిల్ యిచ్చిన అంకెలు బ్రిటిషు ప్రజలను మోసపుచ్చునేమోగాని, ఇండియాలో యధార్థ పరిస్థితులు తెలిసిన యెవరినీ మోసపుచ్చలేవని అల్లాబక్షు ప్రకటించాడు. కాంగ్రెసు అధిక



కామ్రేడ్

కంభంపాటి సత్యనారాయణ

సంఖ్యాకులకు ప్రాతినిధ్యం వహించకపోతే, క్రిప్సు యితర నాయకులతో మాత్రమే సంప్రతించక కాంగ్రెసు నాయకుల వెనుక ఎందుకు పరుగులెత్తాడని మితవాద పార్టీ నాయకుడైన సెతల్వాడు ప్రశ్నించుతున్నాడు. రాజగోపాలాచారి యిలా అన్నాడు:- "ఈ వారం చర్చిల్ యిచ్చిన ఉపన్యాసం మిత్రమండలికి యే మిలిటరీ పరాజయం కలిగించనంతటి నష్టం కలిగించింది." నేడు దేశంలో జరుగుతూన్న అల్లరులకు, అఖిల భారత కాంగ్రెసు సంఘం తీర్మానించిన సమిష్టి సత్యాగ్రహోద్యమానికీ యెట్టి సంబంధము లేదని ఢిల్లీ యెడిషనల్ జిల్లా మేజస్ట్రీటు దేవదాస్ గాంధీపై కేసును కొట్టివేస్తూ తీర్పు చెప్పాడు.

ఈవిధంగా దేశంలో అన్ని పార్టీలు ప్రభుత్వ విధానంపట్ల నిరసనను ప్రకటించుతున్నాయి. కాని అధికారాన్ని లాగుకొనడానికి అవసరమైన జాతీ యైక్యత ఏర్పడటం లేదు. అన్ని పార్టీలతోను హిందూమహాసభ నాయకులు సంప్రతింపులు జరుపుతున్నారు. కాని, వారి తీర్మానం ప్రకారం మైనారిటీల సమస్యలన్నీ యుద్ధానంతరమే పరిష్కరించబడాలి; కాంగ్రెసు తీర్మానం ప్రకారం రాష్ట్రములకు యివ్వదలచిన రెసిడ్యుయరీ అధికారాలు కేంద్ర ప్రభుత్వం చేతులోనేవుండాలి. దీనినిబట్టి ముస్లింలీగు కోరిన స్వయంనిర్ణయం రాకుండా చేయడానికి, ముస్లింలీగుకు యెట్టి అధికారం కేంద్ర ప్రభుత్వంలో లభించకుండా చేయడానికి, హిందూ మహాసభ వేసిన తంత్రంలా యిది కనపడుతోంది. వీరి ప్రయత్నాలు జాతీయైక్యతకు దారి తీయవు; జాతీయ విచ్ఛిన్నానికే దారి తీస్తాయి. పాకిస్తాన్ విషయమై ముస్లింలీగు యొక్క కోరికను అంగీకరించితేనే తాను రాజీకి వస్తానని జిన్నా అప్పుడే ప్రకటించాడు.

Roja Muthiah Research Library
3rd Cross Road, C P T Campus,
Taramani, Chennai - 600 113, India.

ప్రజాశక్తి

16-9-42 బుధవారం

పార్లమెంటులో ఇండియా చర్చ

ఈ నెల 10 వ తేదీని బ్రిటిషుపార్లమెంటులో చర్చిల్ ప్రధాని ఇండియా సమస్యపై గావించిన ఉపన్యాసం, దానిపై జరిగిన చర్చలు బ్రిటిషు సామ్రాజ్య వాదుల తలబిరుసుతనాన్ని తెలియబరుస్తాయి. ప్రపంచప్రజలను మోసగించడానికి వారు చేసే ప్రయత్నాలు బయటపడ్డాయి. చర్చిల్‌ప్రధాని హయాంలోనే అతి క్లిష్ట సమస్యలు వచ్చాయి. వాటి నెదుర్కొవడంలో అతడు గడించిన అనుభవాలు ఇండియా విషయంలో ఏ మాత్రమూ అతన్ని బాగుచేయలేకపోయాయి. ఎట్టి బాధ్యత లేకుండా, పొగరుబోతుతనంతో అతడు ఇండియా సమస్య విషయంలో పలికిన పలుకులు ఇండియాను మాత్రమే కాకుండా, బ్రిటిషు ప్రజలందరినీ, అతి ప్రమాద కరమైన పరిస్థితులకు గురిచేస్తున్నాయి.

క్రిప్సు సూచనలలో తెలుపబడిన సూత్రాలే బ్రిటిషు ప్రభుత్వవిధానాన్ని తెలియజేస్తాయనీ, వాటికి ఏమాత్రము కలపడంగాని, తగ్గించడంగాని, సాధ్యపడదనీ, చర్చిల్ అన్నాడు. కాని, ఏ ప్రధాన రాజకీయపార్టీ ఆ సూచనల నంగీకరించ లేదు. యుద్ధ కాలంలోనే అధికారాన్ని భారతీయుల హస్తగతం చేయాలని ఇండియాలో నేడు అన్ని రాజకీయపార్టీలు ఆందోళన చేస్తున్నాయి. ఈ సూత్రాన్ని నిరాకరించిన క్రిప్సు సూచనలనే యిప్పుడు కూడా ఆధారం చేసుకోవడం భారత ప్రజాభీష్టాన్ని కాలదన్నడం అన్నమాట. ఫాసిజాన్ని యెదుర్కొంటూన్న ప్రజాశక్తులను ప్రక్కలో పోటు పొడవడం అన్నమాట.

కాంగ్రెసు సంస్థ కొద్దిమంది పెట్టుబడిదారుల వల్ల, ధనాధిపతుల వల్ల, పోషించబడే పార్టీ ముఠాఅనీ, భారతీయులలో అత్యధిక సంఖ్యాకులు దానికి వ్యతిరేకులనీ, రుజువు చేయడానికి చర్చిల్ కొన్ని అంకెల నిచ్చాడు. ఈ అంకెలు బ్రిటిషు ప్రజల్ని మోసగించడాని కుపయోగిస్తాయేమో గాని, భారతదేశంలో మాత్రం పచ్చి అబద్ధాలని స్పష్టంగా తెలిసిపోతుంది. దేశంలో ప్రతిపార్టీ కాంగ్రెసు కోరిన జాతీయవాంఛను బలపరుస్తోంది. ప్రతి నాయకుడు కాంగ్రెసుతో రాజీ చేసుకోవాలని కోరుతున్నాడు. కాంగ్రెసు ప్రతినిధులతో కూడిన జాతీయప్రభుత్వాన్ని బలపరుస్తున్నారు. ప్రభుత్వవిధానాన్ని అందరూ ఖండించుతున్నారు. పోనీ, కాంగ్రెసు బహుకొద్దిమందికి మాత్రమే ప్రాతినిధ్యం వహించే సంస్థ అయితే, ఆనాడు క్రిప్సు కాంగ్రెసు నాయకుల వెనకాలే అన్నిసారు లెందుకు పరుగెత్తవలసి వచ్చింది? ఇతరపార్టీలతో సంప్రతించి ఊరుకోలేకపోయాడా? ఆసేతుహిమాచల పర్యంతము ప్రజలు కాంగ్రెసు యొక్క శాసనోల్లంఘనోద్యమపు తీర్మానాన్ని విని, కాంగ్రెసు నాయకుల అరెస్టుకు క్రోధపూరితులై, ఎందుకు అరాజకచర్యలకు పూనుకొంటున్నారు?

కాంగ్రెసుయొక్క కార్యక్రమానికి జపాను పంచమాంగదళం సహాయం చేస్తూన్నదని కూడా చర్చిల్ నిందించాడు. కాని, యీ సహాయంకంటె బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఇండియా యెడల ప్రదర్శించే యీ వైఖరి జపాను పంచమాంగదళానికి అనేకరెట్లు సహాయం చేస్తూంది.

బ్రిటిష్ పరిపాలన చరిత్రలో ఎన్నడు పంపబడనంత మంది తెల్ల సైనికులు నేడు ఇండియాలో ఉన్నారట; ఇందువల్ల అనవసరంగా యెవరూ గాభరాపడనవసరం లేదట! "ఇది రెండవ రంగంలో భాగమా?" అని షిన్‌వెల్ అడిగిన ప్రశ్నకు చర్చిల్ సిగ్గులేకుండా, ఇండియాలో నేడున్న అస్థిమిత పరిస్థితులకు వారిదానికి నిస్సందేహంగా సహాయపడుతుందని జవాబిచ్చాడు. నిరాయుధులైన ప్రజలపై తుపాకులు కాల్చడానికి వీరు వినియోగిస్తారేమోగాని, జపానుదాడిని అరికట్టడానికి ప్రజల సహకారం లేనిదే వీరెందుకూ పనికిరారు. ఆధునిక యుద్ధాలు సైనికులవల్లనే గెలవబడవు; ప్రజల సహకారం ఉండితీరాలి. కాని, చర్చిల్‌యొక్క ప్రసంగంవల్ల, ఎట్టి సహకారం రాకపోగా, దానికి వ్యతిరేక ఫలితాలు వస్తాయి.

చర్చకు ఇండియా మంత్రి జవాబిస్తూ, ప్రభుత్వం అవలంబించిన కఠిన విధానంవల్ల భారత దేశం, మధ్యప్రాచ్యరంగం, చైనా దేశాలు ప్రమాదాన్నుంచి తప్పించ బడ్డాయని చంకలు గుద్దుకున్నాడు. కాని, ప్రజల సహకారం లేని భారత దేశం ఫాసిస్టు సైన్యాలతో ఎలా జయప్రదంగా పోరాడగలదు?

కార్మికోద్యమంలో సామ్రాజ్యవాదపు ఏజంట్లుగా పనిచేసే సిట్రిన్, క్రిప్సు, అట్లీలు కూడా యీధోరణిలోనే మాట్లాడారు.

దేశంలో దారుణమైన నిర్బంధ విధానాన్ని ప్రవేశపెట్టి యీ సామ్రాజ్యవాదులే ప్రజలను అరాజక చర్యలకు రెచ్చగొట్టారు. వీటికి చర్చిల్ - అమెరీలే బాధ్యులు. ఈ బాధ్యతను కాంగ్రెసు నెత్తిపైకి నెట్టాలని ప్రయత్నించారు. కాని, భారత దేశంలో ఎవరూ వీరి ఉపన్యాసాలకు మోసపోరు. జాతీయ ప్రభుత్వం ఒక్కటే భారత ప్రజలను జయప్రదంగా జపాన్ దుండగీముల నెదుర్కొనేటట్లు సంఘటిత పరచగలదని దేశంలోవున్న రాజకీయ పార్టీలన్ని స్పష్టంగా తెలియచేస్తున్నాయి. కాంగ్రెసును ప్రజలనుంచి దూరం చెయ్యాలనే కుట్ర భగ్నం అయి, ప్రభుత్వమే ప్రజలందరికీ దూరం అయింది. బ్రిటిష్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసులో కార్మిక విద్రోహులు సామ్రాజ్యవాదుల ఏజంట్లుగా పనిచేసి, ఇండియా సమస్యపై గెలువగలిగినా, భారత దేశంలో సామ్రాజ్యవాదుల పన్నాగం భగ్నమయింది. చర్చిల్ ప్రధాని ఉపన్యాసం భారతీయులందరినీ కోపోద్దీపితులుగా చేసి, అరాజక చర్యలకు మరింత దోహద మిచ్చింది.

అటు ఫాసిస్టురాక్షసులు తగిన సమయం చూచి మన మాతృదేశంపై దండెత్తడానికి సిద్ధంగా వున్నారు. ఇట్టి క్లిష్టపరిస్థితులలో స్వాతంత్ర్యప్రియుల కర్తవ్యం ఏమిటి? చర్చిల్ వంటి సామ్రాజ్యవాదుల రంకెలకు భారతీయులు రెచ్చగొట్టబడి, యుద్ధవ్యతిరేక చర్యలను తీవ్రతరం చేయడం స్వవినాశనకరం తప్ప మరొకటి కాదు. అయితే ఏది మార్గం? స్వాతంత్ర్యాన్ని కోరే అన్ని రాజకీయపార్టీలు, ప్రజాసంస్థలు, కలిసి ఐక్యకంఠముతో, 40 కోట్ల భారతీయుల తరపున, ఫాసిస్టు దుండగీడుల నెదిరించడానికే భారతస్వాతంత్ర్యాన్ని గుర్తించి జాతీయప్రభుత్వాన్ని ఏర్పరచాలని ప్రకటించాలి. అప్పుడు చర్చిల్—అమెరీల ప్రేలాపాలు కట్టుబడతాయి: అప్పుడు మనం జాతీయప్రభుత్వాన్ని గుంజుకొనగల్గుతాం: అప్పుడు మనం జయప్రదంగా దేశరక్షణను చేసుకోగలుగుతాం. జాతీయైక్యత లేకపోతే బ్రిటిషుసామ్రాజ్యవాదులనుండి జపాను ఫాసిస్టుల యినుపచేతులలో పడతాం.

ఇట్టి జాతీయైక్యతను అన్ని రాజకీయపార్టీలు వాంఛించుతున్నాయి. ముస్లిం లీగ్‌లో సహితం కొందరు నాయకులు, లీగ్ సభ్యులు, తమ నాయకుని వైఖరిని వ్యతిరేకించుతున్నారు. కాని, కాంగ్రెసు నాయకులు జైళ్ళలో ఉన్నంతకాలం జాతీయైక్యత సాధ్యంకాదు. కాబట్టి, వెంటనే వారిని విడుదల చేయాలనీ, జాతీయప్రభుత్వాన్ని నిర్మించాలనీ, బ్రిటిషుప్రభుత్వంపై అన్నిపార్టీలు కలిసి ఒత్తిడితేవాలి. స్వతంత్రభారతదేశంలో వివిధజాతుల స్వయంనిర్ణయ హక్కు గుర్తించబడాలని కూడా ప్రకటించుతూ, బ్రహ్మాండమైన ప్రజాఉద్యమాన్ని నిర్మించాలి. ఇదే జాతీయైక్యతకు మార్గం. ఈ విషయంలో కమ్యూనిస్టులపై ప్రత్యేకబాధ్యత వుంది.

ప్రభుత్వం ప్రజలకు దూరమౌతోంది

(1 వ పేజీ తరువాయి)

నాయకుల ఇట్టి స్వవినాశకర పంథాల వల్ల నష్టపడేది ప్రజా సామాన్యం. ఈ యదార్థాన్ని, జాతీయైక్యత యొక్క అవసరాన్ని దేశం అంతా, ముఖ్యంగా ముస్లిం లీగులో కొందరు నాయకులు, ముస్లింలీగు ప్రజలు, క్రమంగా గుర్తించుతున్నారు. సింధు ముస్లింలీగు నాయకుడును, అఖిలభారత ముస్లింలీగు వర్కింగు కమిటీలో సభ్యుడును, అయిన షేక్ అబ్దుల్ మజీద్ లీగు తీర్మానాన్ని విమర్శించుతూ, ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని లీగు ఖండించి యుండవలసిందనీ, కాంగ్రెసు నాయకుల విడుదలను కోరియుండవలసిందనీ, ప్రకటించాడు. రాయపూర్ జిల్లా ముస్లింలీగు ప్రధాన కార్యదర్శి లీగు సభ్యత్వానికి రాజీనామా యిస్తూ, జిన్నాకు యిలా వ్రాశాడు: "మదీనాలో మహమ్మదు చేసిన మాదిరిగా కుల-మత విచక్షణను పాటించక, భారతీయుల నందరినీ రక్షించడానికి బదులు, లీగు, నీరో చక్రవర్తి మాదిరి ఫిడేలు వాయించుకొంటూ కూర్చుంది."

ముస్లింలీగు సభ్యులు, ముస్లింప్రజలు, యీవిధంగా రోజు రోజూ జాతీయైక్యత యొక్క అవసరాన్ని తెలియజేస్తూ ప్రకటనలు గావించుతున్నారు, జిన్నాయొక్క మొండివాదనలకు మనం నిస్పృహచెంద నవసరంలేదు. ముస్లిం ప్రజలలో జాతీయైక్యతను గురించి యింకా తీవ్రంగా ప్రచారం చేయవలసియుంది.

కాంగ్రెసు సంస్థను, జాతీయశక్తులను, పూర్తిగా అణచివేసి, ఆతరువాత కాంగ్రెసేతర పార్టీలతో ప్రభుత్వ కార్య నిర్వాహకసంఘాన్ని విస్తరించడం ప్రభుత్వపు ఎత్తు. కాని, ఈయెత్తు విఫలం కాకమానదు, అరాజకాన్ని ప్రభుత్వం అణచవచ్చు; కాని, జాతీయశక్తులు రహస్యంగా విజృంభించి, పంచమాంగదళానికి ప్రజలు విరివిగా సహాయం చేస్తారు. ఇప్పటికంటె అప్పుడు ఇండియాను జపాను ఆక్రమించడం వేయిరెట్లు సులభమవుతుంది. ఈ ప్రమాదం జరుగకుండా బ్రిటిషు ప్రభుత్వం చూడవలసియుంది. బ్రిటిషు ప్రజలు యిందుకు తమ ప్రభుత్వంపై బలమైన ఒత్తిడి తీసుకురావలసి యుంది.

పోలీసుల దౌర్జన్యం

పెనుగొండ రేంజి సబ్‌ఇన్‌స్పెక్టరు గారు వీరా వీరభద్రుడుగార్ని పట్టుకోవడానికి వచ్చి ఆయన ఇంటివద్ద లేని కారణమున, ఆయన తండ్రియైన అమాయకుడు, ముసలివాడు అయిన బుల్లి వీరిగార్ని నీకొడుకు ఎక్కడ నున్నాడో చెప్పమని బూటుకాలితో పొట్టమీద తన్నగా క్రిందపడిపోయి మరల లేచుచుండగా నడ్డిమీదకూడా తన్నెను. హెడ్‌కానిస్టేబుల్ లాఠీతోకూడా పొడిచెను. ఇట్టి నిరంకుశ చర్యలు జరుగకుండా ప్రభుత్వము చూడాలి.

కొమ్మూరి విశ్వనాధాచారి,
పండితవిల్లూరు.

3-9-42 వ తేదీన మధ్యాహ్నం 12 గం॥లకు బందరునుండి M. D. K. No. 236 బస్సులో బందరు సర్కిల్ ఇనస్పెక్టరు కొంతమంది కానిస్టేబిల్సుతో బెజవాడ పోవుచు కనుమూరు వద్ద (20 వ మైలు) రోడ్డు మీద పొలములకు పోవు గొడ్లు నడుచుటచూచి కారు నాపించి లాఠీచార్జీచేయ వుత్తర్వుచేశాడు. పోలీసులు కారుదిగుటను చూచి అమాయక గొడ్ల కాపరి పిల్లలు పారిపోయ్యారు. పొలము నుంచి అదేవేళకు వచ్చుచున్న యలమంచిలి సత్యనారాయణ అను యువకుని చూసి సర్కిల్ బండ బూతులు తిట్టి లాఠీచార్జీ చేయించాడు. ఇట్లే పామర్రు, మంటాడ, వుయ్యూరు, పోరంకి మొదలగు చోట్ల లాఠీచార్జీ జరిగింది. మంటాడలో వీరంకిలాకు - గన్నవరంలైను మీద M. D. K. No. 57 బస్సు డ్రైవర్ భాస్కరరావనే ఆయన ఎక్కువ లాఠీచార్జీకి గురిఅయ్యాడు. డ్రైవర్ రిస్టువాచీ బ్రద్దల యింది. అనవసరంగా బాటసారులపైన లాఠీచార్జీ చెయ్యడం సహింపరాని విషయం. ఈ అధికారదుర్వినియోగాన్ని ఖండిస్తూ తగుచర్య తీసుకోవలసినదిగా కలెక్టరుకు గ్రామస్థుల సంతకములతో పిటీషన్ పంపించడమైనది.

వై. వి. కృష్ణారావు,
గు. తా. యు. సంఘ సహాయకార్యదర్శి.

నాల్గువారాల సమీక్ష ★



కామ్రేడ్
పి. సి. జోషీ

నాల్గువారాలు—మన మాతృభూమి మహాగ్నిజ్వాలలో తగిలుకొన్న విషాదకరమైన నాల్గువారాలు—గడచిపోయాయి. ప్రభుత్వం గాభరా పడుతోంది. మన ప్రజలు నిస్సహాయులమని తలంచుతున్నారు. స్వాతంత్ర్య కాముకులైన ప్రపంచ ప్రజలు గాఢ ఆలోచనలో పడ్డారు. ఇక సంతోషించుచున్న దెవరు? జపాను దుండగీడులు.

భారతదేశ ప్రజలకు అధికారాన్ని బదిలీ చేయడానికి నిరాకరించి, సామ్రాజ్యవాద ప్రభుత్వం, ప్రజల ప్రధాన రాజకీయ సంస్థ అయిన కాంగ్రెసును, నాశనం చేయడానికి పూనుకొంది.

ఇది దేశమంతటా హటాత్ ప్రజా తిరుగుబాటులకు రెచ్చగొట్టింది. గౌరవనీయులైన తమ నాయకులకు దూరం చేయబడి రెచ్చిపోయిన ప్రజలు, తమకు జాతీయత అనే భావాన్ని ప్రసాదించిన దేశస్వాతంత్ర్య పోరాటాన్ని నడిపిన కాంగ్రెసు సంస్థకు మద్దతుగా, పై తిరుగుబాట్లు గావించారు.

ఇండియాను సంరక్షించుతున్నామనే పేరుతో విదేశ నిరంకుశ ప్రభుత్వం, అసలుదేశరక్షణకే అవసరమైన రైళ్ళను, టెలిగ్రాఫ్‌లను (ఎగుమతి దిగుమతులకు, వార్తలను అటూ ఇటూ తెలియజేయడానికి సాధనాలు ఇవే) రెచ్చగొట్టబడిన దేశభక్తులు నాశనం చేసేటట్లు గావించింది. శాంతిని కాపాడుతున్నామనే పేరుతో, 1857 నాటినుండి మళ్లీ ఎరుగనంత హింసను ఈ నాల్గువారాలలోను ఉపయోగించింది. భారతదేశ దేశభక్తులను సమీకరించలేకపోయిన ప్రభుత్వం, మనదేశ జాతీయతకు నిప్పు పెట్టింది. ఆ జ్వాలలను అది అణచలేదు.

క్రొత్త దురాక్రమణదారులైన జపాను ఫాసిజం, గుమ్మందగ్గర కూర్చుంది. మరో ప్రక్క ప్రాత దురాక్రమణదారులైన బ్రిటిషు సామ్రాజ్యవాదం కాలిక్రింద నలిపివేస్తోంది. ఇక దేశభక్తులు నిస్సహాయులమని భావించసాగారు. దేశభవిష్యత్తు ప్రమాదకరంగావుంది. ప్రభుత్వపు కళ్ళాలు విదేశీయుల చేతులలో వున్నాయి. యజమానులను మార్చుకోడమా, లేక తమ ప్రాచీన దేశరక్షణకు, తమ దేశ స్వాతంత్ర్యానికి ప్రజలు సమకూడటమా, ఏది జరుగుతుంది? ప్రస్తుత ప్రభుత్వం క్రింద అయితే మొదట పని జరుగుతుంది. జాతీయ ప్రభుత్వంక్రింద అయితే రెండవది జరుగుతుంది. అన్ని రాజకీయ పక్షాలు, చిత్తశుద్ధి గల్గిన ప్రతి దేశభక్తుడూ, ఏకగ్రీవంగా ఈ విషయాన్ని అంగీకరించుతున్నారు.

జాతీయవాంఛకు లొంగిపోకుండా తప్పించుకు పోడానికి - హిందూదేశ జాతీయవాంఛ నెరవేరేందుకు హిందూదేశ ఐక్యత ఆకృతి దాల్చకుండా అడ్డుపెట్టడానికిగాను - సామ్రాజ్యవాద ప్రభుత్వం దెబ్బతీసింది. ఇది అడ్డు లేకుండా చేసింది. ప్రజల క్రోధ ప్రవాహానికి తలుపులు తెరచింది.

నిర్బంధవిధానం దేశభక్తుల రెచ్చగొట్టింది. కోపంతో గుడ్డివాళ్ళై, జాతీయరక్షణలను నాశనం గావించేటట్టియు, జపాను దండయాత్రికులకు సహాయపడునట్టి పనులు గావించారు. ఈ పనులు బ్రిటిషువారిపై దెబ్బగొట్టినట్లు కూడా కన్పించుతాయి. కాని వాస్తవంలో, అవి హిందూదేశ ప్రజలకు అధికారాన్ని బదిలీచేయవు, బ్రిటిషువాళ్ళనుండి జపానుకు అధికారాన్ని బదిలీచేస్తాయి.

ఈ నాల్గువారాల అరాచకంలోను గందరగోళంలోను, మాపార్టీ తీవ్రతమమైన పోరాటాన్ని గావించింది. మా కామ్రేడ్స్, నాయకులు, ఇంకా జైళ్ళలోనే వున్నారు. ఇంతేగాక ఈ నాల్గువారాలలో, మరికొంత నిర్బంధవిధానాన్ని చవిచూడవలసి వచ్చింది. కొందరు కామ్రేడ్స్ తుపాకిగుండ్లకు గురిఅయ్యారు. పోలీసులకూ, ప్రజలకూ మధ్య నిలబడిన ఫలితంగా వందలకొలది అరెస్టు చేయబడ్డారు. నష్టపడ్డాం. అయినా ప్రజలను పోగొట్టుకొనదలచలేదు. ప్రజల సక్రమమైన క్రోధాన్ని శాంతియుతమైన అసమ్మతికి సంఘటితపరచాలని మా శక్తినంతా వుపయోగించి పనిచేశాం. లాఠీచార్జీలు, విచక్షత లేని కాల్పులు, హింసాజ్వాలలకు మాంచి సమిధలు. ఇన్ని ప్రతిబంధకాలున్నా, మేం ప్రజలను ప్రార్థించాము, రెచ్చగొటితే తమ తలకాయలు పోగొట్టుకొని, పోలీసులవలలో పడవద్దని, దేశభక్తులతో వాదించాము. చాలచోట్ల మేముజయించాము. పోలీసులు మరింతగా రెచ్చగొట్టుతున్నచోట్ల, మేము ప్రజలను చేరలేనిచోట్ల, మేము బలహీనంగా వున్నచోట్ల, మాత్రమే మేము విఫలమయ్యాము.

పోలీసు లొక్కరేగాదు మాపై దాడిసాగించింది. వెనుభాగం నుండికూడా మాపై దాడి సాగింది. నిర్బంధవిధానంవల్ల ఉన్మత్తులయిన దేశభక్తులు కొందరికి ఒకే భావం మనసుకు పట్టుకుంది. హిందూదేశ రక్షణలను త్వరగా నాశనం చేయడం మూలాన స్వరాజ్యం త్వరగా పొందడానికి మార్గం, అని వీరి అభిప్రాయం. అలాంటివారు మమ్మల్ని దేశద్రోహులని పిలవసాగారు. మేముకూడా మా తలకాయలు పోగొట్టుకొని, బదులుకు బదులుగా, వాళ్లని పంచమాంగదళం అని పిలవడం తేలికే. కాని దీనిఅర్థం ఏమవుతుంది. చేతులు ముడుచుక దూరంగా కూర్చొని, దేశాన్ని మంటల్లో కలవనీయడం - నిజమైన పంచమాంగదళ సభ్యునికీ, పెడత్రోవబట్టిన దేశభక్తునికీ గల వ్యత్యాసాన్ని గ్రహించకపోవడం అన్నమాట; మన దేశభక్తులను పంచమాంగ దళానికి అప్పజెప్పడం అన్నమాట; జీతంబత్తెంలేని పంచమాంగదళపు ఏజంట్లుగా మారడంఅన్నమాట. దూషణకు దూషణతోగాదు జవాబివ్వవలసింది. సోదరుడు మరొక సోదరునితో మాట్లాడినట్లుగావినయంగా మాట్లాడాలి. ఒక యోధునితో మరొకయోధుడు మాట్లాడినట్లుగా మనస్సువిప్పి, ఉభయులకూ దేశభక్తిగలదని మనసులో పెట్టుకొని—హిందూదేశ స్వాతంత్ర్యం ఉభయులకూ ఆశయమేనని గుర్తించుకొని—మాట్లాడాలి. ఇలా చేయాలంటే మన సోదరయోధులందు విశ్వాసం, ధైర్యం, బుద్ధి కుశలత గావాలి. ప్రజాసభలలో, నల్గురు కూడినచోట చర్చలలో, వీలైన ప్రతిచోటా, ఎంతవరకు ఓపికవుందో అంతవరకు, మేము దీర్ఘంగా, గట్టిగా వాదించాము. జాతీయ ఐక్యత మినహా హిందూదేశ స్వాతంత్ర్యానికి మరో దగ్గర మార్గం లేదు. మీరు చూపే దగ్గరమార్గం స్వాతంత్ర్యానికి దారీయదు సరిగదా దేశ స్వవినాశనానికి దారితీస్తుంది. స్వాతంత్ర్యానికి దగ్గిర మార్గం, భారతీయుల నిజమైన జాతీయ పోరాటం, జాతీయైక్యతను సమకూర్చడానికి గావించే పోరాటమే. శత్రువులో ఒంటరిగా పోరాడటంకంటె సోదరుడు మరోసోదరునితో కలవడం కష్టసాధ్యమని మీరంటారా? మనం ఐక్యమయిన రోజున, మనం అన్నివిధాలా జయించుతాం.

బ్రిటిషు నిరంకుశప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెసు - లీగ్ ఐక్యత ఏర్పరిచితే, మనకు జాతీయప్రభుత్వం లభించుతుంది. మన స్వంత జాతీయ ప్రభుత్వం, మన రక్షణ జయప్రదంగా వుండటానికి గ్యారంటీ అవుతుంది. ఐక్యతగల భారతదేశం యునైటెడ్ నేషన్సు (మిత్రరాజ్యాల)తో గలసి, ఫాసిస్టు హంతకులతో గావించే సాయుధపోరాటం, స్వతంత్ర ప్రపంచంలో స్వతంత్ర భారతదేశానికి దారతీస్తుంది. మన స్వంత సాయుధపోరాటం - మనస్వంత ప్రయత్నాలు- స్వాతంత్రకాముకులైన ప్రపంచ ప్రజలతో మన ఐక్యత - ఇవే - మన స్వాతంత్ర్యానికి, ప్రపంచ స్వాతంత్ర్యానికి, గ్యారంటీ అవుతాయి.

ఒకప్రక్క పూర్వంనుంచీ పాతుకొనివున్న దండయాత్రికులు మన ప్రజలపై తుపాకులను పేల్చుతూంటే, రాబోయే దండయాత్రికులకు ప్రతికూలంగా సాయుధపోరాటాన్ని సాగించాలని చెబుతున్నపుడు; ఒకప్రక్క బ్రిటిషు నిరంకుశాధికారులు (బ్రిటిషు ప్రజలంటే మన ప్రజలకు తెలసిందల్లా వీరే) మన ప్రజలపై దౌర్జన్యరాజ్యం సాగించుతుంటే, బ్రిటిషు ప్రజలతో భారతీయులు ఐక్యం గావాలని చెబుతున్నపుడు; మా ప్రచారకులు కటువైన దూషణలకు గురికావలసి వచ్చింది.

మాకు చేతనయినంతవరకు, మాకు ఓపికున్నంతవరకు, బాగా వివరించి చెప్పాం. దానిఫలితం, మా అనుయాయులను, మాకు దూరం గాకుండా నిలబెట్టుకొన్నాం. సోదర దేశభక్తులను మేం చెప్పేది ఏమిటో వినేటట్లు చేశాం. ఈ నాల్గువారాలలో, వారికి గల్గిన అనుభవం వారు మనవైపుకు మన పాలసీవైపుకు వచ్చేటట్లు చేస్తోంది. వారు "పోరాటం" అని భావించినది పోరాటం కాదని, అది అంధకార అఘాతంలోకి దారితీస్తున్నదని, గ్రహించ మొదలుపెట్టారు. బయటపడేమార్గం, మా మార్గమే అనేవిషయాన్ని వినడానికి వాంఛిస్తున్నారు. మాపై గావించే దుష్ప్రచారం రూపుమాసిపోతోంది. దేశభక్తులు ముఠాలు ముఠాలుగా, దేశమంతటా మా పార్టీ ఆఫీసులకు "చర్చించడానికి" రావడం మొదలు పెట్టారు. "మీరు చెప్పేదాంట్లో కొంతవాస్తవం వుంది." అని చెప్పి వెళ్ళిపోతున్నారు. వెళ్ళిపోయేటప్పుడు, వారికి మాతుదిసందేశం ఇది: "కామ్రేడ్స్ ఏమాత్రం కాలాన్ని వృధాచేయరాదని జ్ఞాపకముంచుకొండి! జపానువాళ్లు వస్తున్నారు. మనం ఐక్యమయి పోరాడాలి, లేదా బానిసలమై చావాలి. బ్రిటిషు నిరంకుశ విధానరాజ్యంతో మీరు పోరాడే విధానం మన మూపులపై నున్న ప్రభుత్వాన్ని తొలగించడానికి దారితీయదు. పైగా చివరకు, దాని స్థానే జపానుప్రభుత్వం తెచ్చిపెట్టుకొనుటలో అంతమవుతుంది. బుర్రా సాహెబులు (నిరంకుశాధికారులు) భారతదేశాన్ని దేశభక్తుల స్మశానభూమిగా మార్చకుండా చూడండి. మన స్వాతంత్ర్యం కోసం రణరంగంగా, భారత భూమిని మార్చడానికి, మనం ఐక్యమవుదాం! వాస్తవంలో జాతీయరక్షణను ధ్వంసం గావించే కృత్రిమ పోరాటంనుండి - మన స్వంత ఐక్యతను నిర్మించే—సాయుధులమై మన దేశాన్ని సంరక్షించుకొనే—మన స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొనే-నిజమైన పోరాటానికి కదలిరండి!"

సోవియట్ వైమానికుల సాహసం!

రష్యా- జర్మనీ యుద్ధ ప్రథమదినాలు. సోవియట్ వైమానికుడు, కెప్టెన్ కాస్టెల్లో ఒక అద్భుత సాహసకృత్యంద్వారా పేరు పొందాడు. అతని విమానం శత్రు తుపాకి గుండ్ల వల్ల నిప్పంటుకొంది. కాస్టెల్లో మండుతున్న తన విమానాన్ని పెట్రోలు పోసుకొంటున్న శత్రువుల కార్ల గుంపులోకి పోనిచ్చాడు. చావుతప్పదు. అయినా రష్యన్ వైమానికుడు, తనచావు శత్రువుకు నష్టం కల్గించి తీరాలని తలచాడు. అప్పటి నుండి, కాస్టెల్లో గావించిన వీరకృత్యాన్నే మరి 30 మంది సోవియట్ వైమానికులు గావించారు.

అలాంటి ఘటనే ఈమధ్య కాలినిన్ రంగంలో జరిగింది. యుక్రేనియన్ జాతికి చెందిన, ఇవాన్ టర్లెంకో అనే ఒక యువక వైమానికుడు, శత్రు వైమానిక ప్రదేశాన్ని బాంబుచేయడంలో పాల్గొన్నాడు. విమాన ప్రతికూల శతఘ్నివల్ల విమానం నిప్పంటుకొంది. జర్మన్లు విజయోత్సాహంతో సంతోషిస్తున్నారు. కాని త్వరలోనే ఆ ఉత్సాహం భయంగా మారింది. విమానాశ్రయంలో వరసగా బాంబర్లు బారులు తీర్చివున్నాయి. తిన్నగా వాటిమీదకు మండుతున్న విమానం వస్తోంది. ఇదంతా వాళ్ళు చూస్తూనేవున్నారు. భయంకరమైన పేలుడుధ్వనితో పెద్ద అగ్నిజ్వాల ఆకాశానికి అంటింది. దానితోపాటు, విమానశిథిలాలు, మానవ శరీరాలుకూడా ఎగిరాయి. టర్లెంకో చచ్చిపోయాడు. కాని అతని మరణం జర్మన్లకు చాల నష్టం కల్గించింది. తన వీర కృత్యం మూలంగా, టర్లెంకో అనేక శత్రు విమానాలను నాశనం చేశాడు. అనేకమంది శత్రు వైమానికుల ప్రాణాల బలిగొన్నాడు.

బ్రిటిషు సైనికులతో ★ ★ ★

కామ్రేడ్
ఎ. యస్. ఆర్. చారి

"పీపుల్సు వార్" పత్రికను అమ్ముతూ నేను మహాత్మా గాంధి రోడ్డు (బొంబాయి) మీదుగా వెళ్ళుతున్నాను. కొంతసేపయాక యిద్దరు సైనికులు నా కెదురుగా వచ్చారు. వారిద్దరూ బ్రిటిషువారే. మన దేశాన్ని పీల్చి, పిప్పిచేస్తూన్న పాలకజాతికి చెందిన వారే ఇంగ్లండులో వారు కష్టించి పనిచేసే కార్మికులు; మన దేశాన్ని పీడించే నిరంకుశ పరిపాలక వర్గానికి వారు కూడ శత్రువులే! "పీపుల్సు వార్" - "భారత కమ్యూనిష్టు పార్టీ పత్రిక "పీపుల్సు వార్" అంటూ నేను వేసిన కేక వారికి వినబడింది. అందులో ఒకనికి 35 సంవత్సరా లుంటాయి. పొట్టిగా వుంటాడు. అయితే బాగా విశాలమైన భుజాలు. "పార్టీ పత్రికా? తప్పకుండా నాకొకటి కావాలి!" అంటూ అతడొక పత్రిక కొన్నాడు. అతడు బ్రిటిషు కమ్యూనిష్టు పార్టీలో సభ్యుడు. కొన్ని వేల మైళ్ల ప్రయాణం చేసివచ్చి, యీ క్రొత్త దేశంలో మరొక కమ్యూనిస్టు పార్టీ సభ్యుణ్ణి చూచేసరికి సంతోషం పట్టలేకపోయాడు.

దుష్ప్రచారం

ఆరోజు సాయంత్రం వారిద్దరూ పార్టీ కార్యాలయానికి వచ్చారు. భారతదేశ సమస్యను గురించి సమగ్రంగా తెలుసుకోవాలని వారు కోరారు.

"ఇండియానుంచి తొలగండి" అనే నినాదాన్ని గురించి నేను వారికి స్పష్టీకరించి చెప్పాను. ఫాసిజాన్ని జయప్రదంగా ఎదుర్కోవడానికి స్వాతంత్ర్యం వెంటనే కావాలని కాంగ్రెసు కోరడం, సామ్రాజ్యవాద ప్రభుత్వం దానిని నిరాకరించి జాతీయ ప్రభుత్వాన్ని నిర్మించకపోవడం, యిందువల్ల కాంగ్రెసు "పోరాట" తీర్మానాన్ని ప్యాసు చేయడం, సామ్రాజ్యవాద ప్రభుత్వం కయ్యానికి కాలు దువ్వి దేశంలో నిర్బంధ విధానాన్ని ప్రవేశపెట్టడం వల్ల ప్రజలు ఆవేశపూరితులై అరాజక చర్యలకు దిగడం- మొదలైన విషయాలన్నీ వారిద్దరికి తెలిసేటట్లు చెప్పాను.

నేను చెప్పింది వారు శ్రద్ధగా విన్నారు. అకస్మాత్తుగా యిలా అన్నారు:- "ఇదేమిటయ్యా? విదేశ సైన్యాలన్నీ ఇండియాను వదలి వెళ్ళాలని గాంధీ చెప్పాడటగాదా! అలాగు మాతో చెప్పారే! జపాను వాళ్ల నుంచి యీదేశాన్ని రక్షించడానికి మేమిక్కడున్నాం. మేం అంతా మాదేశానికి యీ నిమిషంలో వెళ్ళిపోతే, తక్షణమే దేశాన్ని రక్షించే దెవరు? మిత్రమండలి యొక్క సేనలు ఇండియాలో వుండడానికి గాంధీ అంగీకరించినట్లు మాకెవరూ చెప్పనేలేదే! జపానువాళ్లు యీ దేశంలో ప్రవేశించడం గాంధీ అభిప్రాయమని మాకు చెప్పారే." అదంతా వట్టిదేనని నేను వారికి తెలియ జెప్పాను. మొత్తం వర్కింగ్ కమిటీ ఫాసిష్టు వ్యతిరేకులతోనే కూడుకొని యున్నదనీ, అపజయ భీతిగల ఒకరిద్దరుకూడా జాతీయ ప్రభుత్వాన్ని బలపరచువారేననీ, నేను స్పష్టీకరించాను. జాతీయ ప్రభుత్వాన్ని నిరాకరించిన ప్రభుత్వచర్యను ఖండించాను.

రెండో రంగం

"కాని యీ ప్రభుత్వం మీకేకాదు, మాకు కూడా, అందరికీకూడా పెద్దదే, చర్చిల్ మంది వాడే. అత డిప్పుడు మార్పుచెందాడు. కాని ప్రభుత్వమో? ఇంకా అభివృద్ధి నిరోధకుల పెత్తనంలోనే వుంది. టాంకులూ, విమానాలు, ఇంగ్లండులో కుప్పలు కుప్పలుగా వున్నాయి. లక్షలకొద్దీ జనం సాయుధులు. కాని ప్రయోజనం? రెండో రంగం యింకా ప్రారంభించక జాగు చేస్తున్నారు. సుమారు సంవత్సరం నుంచి సోవియటురష్యా ఒక్క దేశము నాజీ పిశాచాలతో పోరు సల్పుతోంది. ఐరోపాలో రెండోరంగం, ఇండియాలో జాతీయ ప్రభుత్వం, ఉంటేనా! వహ్వా!! ఈ ఫాసిస్టు హంతకుల్ని ఇలా మాడ్చేసి యుండేవారం" (వేళ్ళతో గట్టిగా చిటిక వేశాడు)

స్వాతంత్ర్య పోరాటం

అతడింకా ఇలా అన్నాడు: "మేము సైన్యములో యెందుకు చేరాం అంటే, ఈ ఫాసిస్టు వ్యతిరేక ప్రపంచ పోరాటంలో ప్రతి దేశపు స్వాతంత్ర్యము యిమిడివుందని మాకు తెలుసును. నాజీ రాక్షసులకు - కపాలమోక్షం యిప్పించడానికి మేము పోరాడుతున్నాం గాని, నిరంకుశత్వాన్ని, యే స్వభావంలోనైనా సరే, నిలబెట్టడానికి కాదు."

నా బాధ

ఆ సైనికు డింకా ఇలా చెప్పాడు: "భారతదేశ ప్రజలు, మేము, అన్యోన్య మిత్రభావముతో మెలగేవరకు ఇండియాను సంరక్షింపజాలమని మాకు తెలుసు. ఈ విషయాన్ని మేము మా అఫీసర్లతో స్పష్టంగా చెపుతూ వుంటాం. భారతీయుల్ని మేము అణచియుంచడానికి కాదనీ, ఫాసిస్టులతో పోరాటంలో వారికి సహాయం చేయడానికి మాత్రమే మేం యిక్కడున్నామనీ, భారతీయులు గ్రహించితేగాని ఇండియా దేశ రక్షణ సాధ్యంకాదు.... మాకు కాపలా కాయు డ్యూటీయిచ్చారు. కాని కాపలాకు యేముంది? నన్ను చూస్తేనే ప్రజలు బేజారైపోతున్నారు. నేను కూడా వారి కామ్రేడ్ నేననీ, స్వాతంత్ర్యం కొరకు నేనుకూడ వారితోబాటు పోరాడేవాణ్ణేననీ, చెప్పడానికి నా బాధను వర్ణించలేను. కాని నాకు వారి భాషే తెలియదు."

నే నీవిధంగా అతనికి జవాబు చెప్పాను.

"నీకు వారిభాష తెలిసియున్నప్పటికీ అదంత సులభమైన విషయం కాదు. నిరాయుధుల్ని తెల్ల సోల్జరు యెలా కాల్చి చంపారో వారు చూచారు. వారి దృష్టిలో తెల్లవాళ్ళందరూ నిరంకుశ విధానానికి ప్రతినిధులే. మీకూ, ప్రభుత్వ విధానానికీ గల అంతర్యాన్ని వారికి బోధించడం సులభం కాదు. కొంతకాలం పడుతుంది. కాని తప్పనిసరిగా వా రా అంతర్యాన్ని గ్రహించి తీరాలి. తప్పదు. ఎందువల్లనంటే అభివృద్ధిని కోరే ప్రజలందరూ కలిసి నడిస్తేనే భారత స్వాతంత్ర్యం లభించుతుంది.

"మాపార్టీ యీ పనిని ఎంతో కష్టంమీద చేయడానికి ప్రయత్నించుతూంది.

"జాతీమైక్యతకు మేము చేయవలసిన పోరాటమే ఫాసిష్టు దురాక్రమణకు వ్యతిరేకంగాను, సామ్రాజ్యవాద నిరంకుశత్వానికి వ్యతిరేకంగాను, జరిపే పోరాటం అని మా ప్రజలు గుర్తించేటట్లు చేయడానికి మేము నానా తిప్పలు పడుతున్నాం. ఈ పోరాటంలో మాకు సహకారం చేయడానికి అభివృద్ధినికోరే ప్రపంచ ప్రజలు కలిసి వస్తారనికూడా మా దేశీయులకు మేము చెపుతున్నాం."

వారి సందేశం

చివరకు వారీవిధంగా చెప్పి వెళ్లిపోయారు.

"ఇండియాను ఇండియా ప్రజలే పాలించుకోవడం మా అభిమతమని, మీ ప్రజలకు చెప్పండి. మేమిద్దరం మాత్రమే కాదు. మా మాదిరిగా సైన్యంలో నూటికి 99 మంది కోరుతున్నారు. జపాను ఫాసిష్టుల దాడినుంచి ఇండియాను రక్షించడానికే మేమిక్కడున్నామని, మీ ప్రజలకు చెప్పండి. మేము, మీరు, కలిసి ఫాసిజాన్ని యెదుర్కోవడంలో, స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోవడంలో కృషి చెయ్యడానికి మేమెంతో కుతూహలంగా వున్నాం. ఇందుకు మీరూ, మేమూ, కలిసి యూరపులో రెండోరంగం పెట్టాలనీ, ఇండియాలో జాతీయ ప్రభుత్వాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలి. ఈ విషయాలన్నీ మీరు మీ ప్రజలకు చెప్పండి."

గెరిల్లా

— లేఖ 1

[పై శీర్షికతో వరుసగా "పీపుల్సువార్" పత్రికనుంచి కొన్నిలేఖలు సేకరించి ప్రకటించుతున్నాం. జపాన్ దుండగీడుల నుంచి మన మాతృభూమికి ప్రమాదం రానున్న యీ సమయంలో పాఠకులు యీ వ్యాసాలను చదివి, దేశ రక్షణకు తోడ్పడ గల్గుతారని ఆశించుతాము.]

ప్రియమైన కామ్రేడ్,

ఆధునిక యుద్ధ నీతిలో గెరిల్లా పద్ధతులు చాలా ప్రధాన స్థానాన్ని అలంకరిస్తాయి. జేబుదొంగలలో చురుకుతనం, తెగింపు, సాహసం యెక్కువగానే వుంటుంది. కాని గెరిల్లాయొక్క లక్షణాలకూ, జేబుదొంగల లక్షణాలకూ సహస్రాంశం భేదం వుంది. డిటెక్టివు నవలలోను, కొన్ని సినిమాలలోను కథానాయకుడు ఎన్నెన్నో సాహస కృత్యాలను చేస్తాడు: ఎన్నెన్నో ఆపదల నెదుర్కొంటాడు; ఎంతోమంది శత్రువుల్ని చెండాడుతాడు; చివరకు తాను ప్రేమించిన కథానాయకురాల్ని పెండ్లాడి, హాయిగా ప్రపంచంలో కాలంగడుపుతాడు. ఇట్టి కథానాయకులకు, గెరిల్లాకు పోలిక లేనేలేదు.

యుద్ధం ఒక కళ. అంతేకాదు అదొక శాస్త్రం. ఫాసిస్టుల యుద్ధ యంత్రాన్ని మనం నాశనం చేయాలంటే, మొదట దాన్నిగురించి సమగ్రంగా తెలుసుకోవాలి. ఆ శాస్త్రాన్ని పూర్తిగా పరిశీలించాలి. దానిని పడగొట్టడానికి మనలో తగినంత చాకచక్యం వుండాలి. దానిని యెదుర్కొనగలిగిన యుద్ధ పద్ధతులు కావాలి. వాటిని చకచక యెప్పటికప్పుడు మార్చుకొనగలగాలి. చక్కని యుక్తి, చటుక్కున నిర్ణయించగల కుశాగ్రబుద్ధి, అంతకంటె చురుకుగా కార్యరంగంలో దూకగల చొరవ, యివి గెరిల్లాకు కావలసిన సాధన సామగ్రి.

గెరిల్లా దళంలో ప్రవేశించడమంటే, ఫ్యాక్టరీలో పనికి నీళ్ళు వదులుకోవడం కాదు; పొలం పండకపోవడం కాదు; పరీక్షలో ఫెయిల్ కావడం కాదు; వ్యాపారంలో నష్టం రావడం కాదు; మృత్యుదేవతను అతడెప్పుడూ తన కెదురుగా చూస్తూవుండాలి. తన శత్రువునైనా పూర్తిగా పడగొట్టాలి, తానైనా క్రింద పడాలి. మధ్యమార్గం వుండనేవుండదు. తన ప్రాణాన్ని, తన ఆస్తినీ, తన కుటుంబాన్ని, అమూల్యమైన తన సంపదను, తన సర్వస్వాన్ని అతడు త్యజించవలసి యుంటుంది. బంధు మిత్రులకు దూరం కావలసి యుంటుంది. భార్యాపుత్రులను కోల్పోవలసి యుంటుంది. ప్రియురాలికి నీళ్ళు వదలుకోవలసి యుంటుంది. మాతృ దేశ స్వాతంత్ర్యం కొరకు యిప్పు డనుభవించే సుఖాలను, భవిష్యత్సంపదలను, త్యాగం చేయవలసి యుంటుంది.

ఉదాహరణకు, సోవియట్ యూనియన్‌లో బైలోరష్యన్ గెరిల్లాలు యీ క్రింది శపథం తీసుకొంటారు.

"నేను మహోత్కృష్టమైన సోవియట్ యూనియన్‌లో పౌరుణ్ణి. ధైర్య సాహసాలకు పేరెన్నికగన్న బైలో రష్యన్ ప్రజలలో నేను జన్మించాను. బైలో రష్యన్ గడ్డమీది ఫాసిస్టులందరూ నిర్మూలించబడే వరకు నా ఆయుధాలను కిందపెట్టను.

"నా సైన్యాధికారి యొక్క ఉత్తరువులను జవదాటకుండా అనుసరిస్తాను; కఠినమైన సైనికశిక్షణకు నేను లోబడి యుంటాను. ఇది నా వాగ్దానం.

"మాపట్టణాలు, పల్లెలు, ధ్వంసంచేయబడ్డాయి. మా పసిపాపలు మృత్యువాతబడ్డారు. నా ప్రజలు చిత్రవధలకు, దౌర్జన్యానికి, అవమానాలకు గురిఅయ్యారు. ఈ అమానుష చర్యలకు నేను నిర్దాక్షిణ్యంగా ప్రతీకారం చేసి తీరుతాను. రక్తపుటేరులకు రక్తపుటేరులే: హత్యకు హత్యే జవాబు.

"శత్రువును నాశనం చేయడంలో నేను రెడ్ ఆర్మీకి సర్వవిధాలా సహాయం చేస్తానని వాగ్దానం చేస్తున్నాను. ఇందుకు నాప్రాణాన్ని సహితం యిస్తాను.

"నేనూ, నా కుటుంబం, నా ప్రజలు, రక్తపిపాసులైన ఫాసిస్టు హంతకుల చేతులలో బానిసలుగా పట్టుబడుట కంటె, శత్రువుతో, యుద్ధం చేస్తూ చచ్చిపోతాం. ఇదే నా శపథం.

"దౌర్బల్యం వల్లగాని, పిరికితనం వల్లగాని, దుర్బుద్ధి పుట్టిగాని, నే నీ శపథాన్ని ఉల్లంఘించితే, నా ప్రజలకు నేను ద్రోహంచేస్తే, నా కామ్రేడ్సు చేతుల్లో నీచాతినీచమైన చావు నాకు సంభవించు గాక!"

—"శౌరీ"

ప్రజాశక్తి ప్రచురణాలు

మన లెనిన్	0—6—0
ఫాసిస్టు ప్రతికూల గీతాలు	0—6—0
నాజీశ్రేణుల వెనుక	0—8—0

పోస్టుద్వారా: అన్‌రిజిస్టర్ పార్శిల్‌కు 0-4-0, లేక బుక్ పోస్టుకు 0-2-0, అదనంగా ఒక్కొక్క పుస్తకానికి పంపాలి.
వి. పి. లు చేయబడవు.

ఏజంట్లు డబ్బు ముందు చెల్లిస్తేనే పుస్తకాలను పంపుతాము.

ప్రజాశక్తి కార్యాలయం,
గవర్నరుపేట - బెజవాడ.

★ ఏకాంక నాటిక

రండి! ఆత్మరక్షణకు!!

రచయిత: హో షియా - యే - షీ

రంగం: చైనాలో ఒక పల్లెటూరు.

పాత్రలు:

చాంగ్—షియాంగ్: 40 యేండ్ల రైతు;
చాంగ్—సూంగ్: అతని కొడుకు, 20 యేండ్ల వయస్సు;
వాంగ్—ఇహ్‌సీన్: చాంగ్-షియాంగ్‌యొక్క పినతండ్రి కొడుకు 20 యేండ్ల వయస్సు;
ఒక రైతు: 30 యేండ్ల వయస్సు;
గ్రామస్థులు: (7 గురు లేక 8 గురి కంటె తక్కువ ఉండకూడదు.)

[తెరమీద జపాన్ సైనికులు మార్చ్ చేస్తూన్నట్లు బొమ్మలు. 5 నిమిషాల తరవాత లైట్లుఆరిపోతాయి. 30 సెకండ్ల అనంతరం స్టేజిమీద క్రింది భాగంలో అమర్చబడియున్న ఫుట్ లైట్లు క్రమంగా, నెమ్మదిగా వెలుగుతాయి. వెనుక తెల్లని తెర. దానిముందు ఒక రైతు యింట్లో లోపలి భాగం. (టేబిలు, దానిప్రక్క రెండు బెంచీలు, టేబిలుమీద టీ సామగ్రి, దానివద్ద ఒక చిన్న లాంతరు) తెర లేచే సరికి చాంగ్-షియాంగ్ ఒక బెంచీమీద కూర్చొని, టేబిలుపైనున్న ఒక మ్యాపును పరిశీలిస్తూ వుంటాడు. ఇంతలో వాంగ్-ఇహ్-సీన్ ఆ యింటిప్రక్క నుంచి వస్తాడు.]

తెరలోపల: (గట్టిగా) ఎవరది?

వాంగ్-ఇహ్‌సీన్: నేను.

తెరలోపల: ఎవరవు నువ్వు?

ఇహ్‌సీన్: ఒక ప్రయాణీకుణ్ణి.

తెరలోపల: ఆగు!

(చాంగ్-సూంగ్ టార్చిలైటుతో ప్రవేశిస్తాడు. లైటు ఇహ్-సీన్ ముఖంమీద పడుతూ వుంటుంది. కొన్ని సెకండ్ల తరవాత చాంగ్-సూంగ్ లైటు ఆర్పి వేస్తాడు. ఇహ్-సీన్ మొదట భయపడతాడు. కాని వెంటనే చాంగ్—సూంగ్‌ను గుర్తించగలుగుతాడు.)

చాంగ్-సూంగ్: నువ్వటోయ్!

వాంగ్-ఇహ్‌సీన్: (స్థిమితపడి) ఆఁ! నేనే! మీ అన్నను!

చాంగ్-సూంగ్: ఇంత రాత్రివేళ నువ్విక్కడ యేంచేస్తున్నావ్?

వాంగ్-ఇహ్‌సీన్: జపానువాళ్ళు మావూళ్లో ప్రవేశించారు.

చాంగ్-సూంగ్: అలాగా? అయితే బాబు పిన్ని, ఎక్కడున్నారు?

వాంగ్-ఇహ్‌సీన్: వారిద్దరినీ జపాను వాళ్లు చంపివేశారు.

చాంగ్-సూంగ్: మీ చెల్లెలి మాటేమిటి?

వాంగ్-ఇహ్‌సీన్: ఆమెను జపాను సైనికులు చెరిచి చంపివేశారు.

చాంగ్-సూంగ్: నిజమేనా? ఎంతఘోరం! ఈ హంతకులు....

(ఇద్దరూ యింట్లోకి వస్తారు.)

చాంగ్-సూంగ్: నాన్నా! విన్నావా? జపానువాళ్ళప్పుడే వీళ్ళవూరు వచ్చేశారు. బాబుగారింట్లో అందరినీ హత్యచేశారు.

చాంగ్-షియాంగ్: ఆఁ? ఏమిట్రాఅన్నావు?

చాంగ్-సూంగ్: నేను డ్యూటీకి వెళ్ళిపోతున్నాను. అంతా నీకితడు చెపుతాడు!(నిష్క్రమిస్తాడు.)

చాంగ్-షియాంగ్: ఏమోయ్, ఇహ్-సీన్! జపాను దొంగలు మీవూరు వచ్చేశారట, నిజమేనా?

వాంగ్-ఇహ్‌సీన్: ఆ.

చాంగ్-షియాంగ్: వచ్చి ఏమి చేశారు?

వాంగ్-ఇహ్‌సీన్: మొదట ఊరంతా నిప్పంటించారు. తరవాత యింటు మింటు గ్రామస్థుల నందరినీ హత్యచేశారు. అబ్బ! (గద్గదస్వరంతో) మంటలలోయిరుక్కొని బయటపడటానికి మార్గం దొరక్క స్త్రీలు, బిడ్డలు పెట్టిన కేకలు నీకు వినబడలేదా? అబ్బ! ఎంత భయంకర దృశ్యం!

చాంగ్-షియాంగ్: అప్పుడు మీరంతా యేంచేశారు?

వాంగ్-ఇహ్‌సీన్: అమ్మ, మా చెల్లెలు, అంతసేపూ యేడుస్తూనే వున్నారు. ఏం చెయ్యాలో మాఅన్నకు తెలియదు. మా అన్నయ్య మాత్రం యేడ్చినందువల్ల ప్రయోజనం లేదనీ, జపాను వాళ్ళను యెదుర్కొందామనీ, సూచించాడు.

చాంగ్-షియాంగ్: ఎదుర్కొన్నారా?

వాంగ్-ఇహ్‌సీన్: మా అన్నయ్య తలుపు తీసుకొని బయటకు దుమకబోతూంటే, శత్రువులు ప్రవేశించి, బాయొనెట్‌తోపొడిచి చంపారు.

చాంగ్-షియాంగ్: మీ నాన్న, అమ్మ, చెల్లెలు, ఏమయారు?

వాంగ్-ఇహ్‌సీన్: అమ్మ, మా చెల్లెలు, స్పృహతప్పి పడిపోయారు. తరవాత వారిద్దరినీ జపాను వాళ్ళు చంపివేశారు. ఇదేమిఘోరమని మానాన్న కేకలు పెడుతూంటే, అతన్ని కూడా చంపేశారు.

చాంగ్-షియాంగ్: అయితే, నువ్వెలాగు తప్పించుకొన గలిగావు?

వాంగ్-ఇహ్‌సీన్: నేనా? నేను..... మా అన్నయ్యను చంపినప్పుడు ఒక మూల దాక్కొన్నాను. తరవాత పారిపోయి వచ్చేశాను.

చాంగ్-షియాంగ్: అయితే నువ్వు పారిపోయి వచ్చావన్నమాట! మీ అమ్మను, చెల్లెలిని అంతంత ఘోర కృత్యాలకు పాల్జేస్తూంటే శత్రువుల్ని ఎదుర్కోలేదన్నమాట! ఎదుర్కోడానికి ప్రయత్నం కూడా చేయలేదన్నమాట!

వాంగ్-ఇహ్‌సీన్: (తల వంచుకొని సిగ్గుతో)లే — దు.

చాంగ్-షియాంగ్: ఎందుకు చేయలేదు?

వాంగ్-ఇహ్‌సీన్: ఎలా యెదుర్కోగలను వారిని? వాళ్ళదగ్గర తుపాకులు, రివాల్వర్లు ఉన్నాయి. నా రెండు చేతులతోను వాళ్ళ నెదుర్కో గలనా? నువ్వే చెప్పు!

చాంగ్-షియాంగ్: నీవద్ద తుపాకులు, రివాల్వర్లు లేనిమాట నిజమే. అయితే మీ యింట్లో కత్తులు, యీటెలు ఉన్నాయిగా! అన్నిటికంటె గట్టి ఆయుధం నీ పిడికిలి యేమయిందిరా, శుంఠా! (చాంగ్-షియాంగ్ బెంచీమీద నుంచి లేస్తాడు)

వాంగ్-ఇహ్‌సీన్: (వణుకుతూ) నే-నే-నే

చాంగ్-షియాంగ్: (కోపోద్రేకంతో) ఓరి చవటా! పనికిమాలిన వెధవా! మీ ఇంట్లో అందరూ హత్యచేయబడితే నువ్వు ప్రాణం మీద తీపితో పారిపోతున్నావా? సిగ్గులేదూ? ఎన్ని తరాలనుంచి మనమిక్కడ నివశిస్తున్నాం? మన కొరకు కాకపోతే మన పెద్దల కొరకైనా శత్రువుల్ని యెదుర్కోవద్దూ? నువ్వు పారిపోతున్నావు: సరే, యెక్కడికి పారిపోదలచుకున్నావు?

వాంగ్-ఇహ్‌సీన్: పెదనాన్నా........

చాంగ్-షియాంగ్: జపానువాళ్ళొస్తారనీ, నీ కెంతకాలం నుంచి చెపుతున్నాను? వాళ్ళొచ్చినప్పుడు మనం కలిసి పోరాడుదాం అని కూడా నీకు చెప్పలేదూ? సిద్ధంగా వుండమని నే నెన్నోసార్లు చెప్పాను. కాని నా మాట నువ్వు నమ్మలేదు. ఇప్పు డేమయింది?

వాంగ్-ఇహ్‌సీన్: పెద నాన్నా........

చాంగ్-షియాంగ్: ఇక నన్ను "పెదనాన్నా" అని పిలవబోకు! పో, అవతలికి పో! తక్షణం పో!! పరుగెత్తు. ప్రాణాలకోసం పరుగెత్తు! ఊఁ!

వాంగ్-ఇహ్‌సీన్: పెద నాన్నా! ఇప్పుడు నాకు పారిపోవాలనిలేదు. ఆపిచ్చి కుక్కల మీద కసి తీర్చుకుంటాను.

చాంగ్-షియాంగ్: ఏమిటీ? ఏంచేస్తావు?

వాంగ్-ఇహ్‌సీన్: (తీక్షణమైన కండ్లతో) అవును, పెదనాన్నా, కసి తీర్చుకుంటాను. అదికూడా వేగంగా తీర్చుకుంటాను. నా కుటుంబాన్ని హత్య చేసినవాళ్ళను చంపి తీరుతాను. చైనానుంచి యీ రాక్షసుల్ని తరిమి వేయాలి, తప్పదు.

చాంగ్-షియాంగ్: నిజంగా యిది నీ నిశ్చయమేనా?

వాంగ్-ఇహ్‌సీన్: ఆ! నేను చచ్చిపోయినప్పటికీ వీర స్వర్గాని కెళ్ళాలి.

చాంగ్-షియాంగ్: అయితే సరే, ఇప్పుడు నువ్వు బుద్ధిగా మాట్లాడుతున్నావు. అలా మార్గానికి రా!

(ఒక రైతు ఒగర్చుకొంటూ, తొందరగా యింట్లో ప్రవేశిస్తాడు)

రైతు: ఓ షియాంగ్ తమ్ముడా! ఒచ్చేస్తున్నారు, జపానువాళ్ళు మన ఊరు వచ్చేస్తున్నారు, ఎంతో దూరంలో లేరు.

చాంగ్-షియాంగ్: ఆఁ! అలాగా?

రైతు: ఇకనేం? ఒచ్చేశారు, చూడు అటువైపు. ఊరికి నిప్పంటించారు.

చాంగ్-షియాంగ్: (టేబిలుమీద వున్న ఒక శంఖం రైతుకిచ్చి) వెళ్ళు. వెంటనే దీన్ని పూరించు. ఊళ్ళో వున్నవారి నందరినీ ఒకచోట సమావేశపరచు. (రైతు శంఖం పూరించుతాడు. ప్రజలు కత్తులు, యీటెలు, వగైరా ఆయుధాలతో ప్రవేశిస్తారు.)

చాంగు-షియాంగు: (గోడమీద తగిలించి యున్న యీటెను, ఇహ్‌సీంగు చేతికిచ్చి) ఇది నీకు. (తాను పిస్టల్ చేతులో ఉంచుకొని బయటికి వస్తాడు.)

(ప్రజ లందరు చాంగు - షియాంగు చుట్టూ మూగుతారు.)

చాంగు-షియాంగు: సోదరులారా! జపాన్ భూతాలు మన గ్రామాన్ని స్వాధీనం చేసుకోబోతున్నారు. మనం మన యిండ్లను రక్షించుకోవాలి. వాళ్ళను యిక్కడ్నుంచి తరిమివేయాలి. ఏమంటారు?

ప్రజలు: (కలిసి) తప్పకుండా తరుమవలసిందే? (ఇంతలో తుపాకి కాల్పుల శబ్దాలు, స్త్రీల హాహాకారాలు, పిల్లల ఏడ్పులు.)

చాంగు-షియాంగు. అదుగో! జపానువాళ్ల కాల్చడం మొదలెట్టారు. మనం యిక్కడ్నుంచి వెళ్ళిపోయి పోరాడటానికి సిద్ధంగా వుండాలి.

(ప్రజలు చెదిరిపోయి, పొదలచాటున, రాళ్ళచాటున, దాక్కుంటారు. తుపాకి కాల్పుల శబ్దం యింకా దగ్గరకు వస్తుంది)

చాంగు-షియాంగు! అందరూ వినండి! జపానువాళ్లు ఊరి మధ్య వున్నారు. ఇదే సమయం. ఒక్కొక్కనికి తగిన బహుమతిగా యిద్దాం పదండి! త్వరగా రండి!

ప్రజలు: (కలిసి బిగ్గరగా) ఆ కుక్కల కెలాంటి బహుమతు లివ్వాలో అదే ఇద్దాం! పదండి!

చాంగు-షియాంగు: పదండి ముందుకు.

అందరు:— "ముందు నడూ వేగనడూ
మృత్యు భీతి వదలవోయ్"

(తెర)

అవీ - ఇవీ

మీటింగులకు వెళ్ళొద్దు

చింతలపూడి తాలూకాలో సెప్టెంబరు 2 వ తేదీనుండి 5 గురు యువకులు ఫేసిస్టువ్యతిరేక ప్రచారం చేస్తున్నారు. నాల్గయిదు గ్రామాలు తిరిగిన పిదప, ప్రభుత్వోద్యోగులు "సోషలిస్టుల మీటింగులకు ప్రజలు హాజరుకాగూడదు." అని టాంటాం వేయించారు. ప్రచారకులకు భోజనం పెట్టకూడదనీ పెట్టిన వారిపేర్లు వ్రాసుకుంటామనీ నోటీసులు పంచిపెట్టారు. మీటింగులకు సి. ఐ. డి. లు హాజరవుతున్నారు.

స్థానికాధికారుల ఇట్టి విచక్షణాజ్ఞాన శూన్యమైన పనులను ప్రభుత్వం త్వరగా అరికట్టాలి.

నిర్బంధపు ఉత్తరవు

వేగూరు ఫిర్కా వ్యవసాయ కూలీ సంఘ కార్యదర్శి వేగూరు కూలీల సమ్మె నాయకుడు అయిన కామ్రేడ్ యం. బాలసుబ్రహ్మణ్యం గారిని, కోవూరు గ్రామం, వదలి పోరాదని మద్రాసుప్రభుత్వంవారు డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు సెక్షను 26 క్రింద ఇంటర్న్మెంటు ఉత్తర్వు చేసిరి. సదరు ఉత్తరువు 10-9-42 న వేకువన 3 గంటలకు జారీచేయబడినందున ది 11-9-42 న వేగూరునుండి కోవూరుకు పోయిరి.

స్టాఫ్ కమిటీలను బహిష్కరించండి!

— కామ్రేడ్
పోలేపెద్ది నరసింహమూర్తి

1922 లో ఎమ్. ఎస్. ఎమ్. రైల్వే పనివారలు కంపెనీ యజమానులనుంచి తమ హక్కులను లాక్కొనుటకు సమ్మె సాగించి తమ యొక్క ఐక్యతా బలాన్ని కొంతవరకు చాటగల్గినమీదట కంపెనీ యజమానులు యూనియన్ను దెబ్బ కొట్టవలె నని దీక్ష పట్టారు. దాని ఫలితంగా స్టాఫ్ కమిటీ లనే పేరుతో పోటీ సంఘాన్నొకదాన్ని పుట్టించారు. ఈ సంస్థకు కూడా జిల్లా స్టాఫ్ కమిటీలు వీటిపైన సెంట్రల్ స్టాఫ్ కమిటీలు వున్నాయి.

స్టాఫ్ కమిటీలలో ఎన్నికలు

జిల్లా స్టాఫ్ కమిటీలకు డిపార్టుమెంట్లవారీగా ప్రతినిధులను యెన్నుకుంటారు. ఒక్కొక్క డిపార్టుమెంటు నుండి యెన్నుకో బడవలసిన ప్రతినిధుల కోటాలను కంపెనీయే నిర్ణయిస్తుంది. ఈ కోటాలను నిర్ణయించే విధానం చాల విచిత్రంగా వున్నది. పనివారలలో మీనియల్స్ అని (స్వల్ప జీతాలవారు) సబార్డినేట్సు అని (పెద్ద జీతాలవారు, క్లరికల్ స్టాఫ్) రెండు తరగతులు వున్నాయి. స్టాఫ్ కమిటీలలో మీనియల్స్ యొక్క ప్రాతినిధ్యంకంటె సబార్డినేట్సుకు యెక్కువ ప్రాతినిధ్యం యివ్వబడింది. దీని ఫలితంగా అడ్మినిస్ట్రేషన్‌కు అనుకూలంగా నుండే ప్రతినిధులు యీ కమిటీలలో అధిక సంఖ్యగా నుంటారు. జిల్లా కమిటీలకు డి. టి. ఎస్. టీ. లు అధ్యక్షులుగా నుంటారు. మిగతా జిల్లా అధికార్లు ఎక్సు అఫిషియోలుగా హాజరవుతూ వుంటారు. సెంట్రల్ స్టాఫ్ కమిటీకి పరోక్ష యెన్నికల ద్వారా ప్రతినిధులు యెన్నుకోబడతారు. జిల్లా కమిటీలు యెన్నుకుంటాయి. ఆడ్మినిస్ట్రేషన్‌తోటి స్టాఫ్ కమిటీలు పోట్లాడేవిగా కాకుండా పత్తిత్తులు తింటావా బసవన్నా అంటే, తల వూపేవిగా నుండాలనే కంపెనీ యజమానుల ఆశయాన్ని, యీ కమిటీలు నెరవేరుస్తూ వుంటాయి. పైగా మీనియల్సుకు మెజార్టీ వచ్చినప్పటికీ, సెంట్రల్ స్టాఫ్ కమిటీకి వారు తీసుకోబడరు. గడచిపోయిన సెంట్రల్ స్టాఫ్ కమిటీ ఎన్నికలలో గుంటకల్ డిస్ట్రిక్టులో ఒక ఫిట్టర్‌కూలికి మెజారిటీ వస్తే, డి. టి. ఎస్. టి., అతడు పనికిరాడని నిర్ణయమిస్తూ మైనారిటీ ఓట్లువచ్చిన అతని పోటీదారుడైన సబార్డినేటు (మొదటి స్కేలు డ్రైవరు) ను తీసుకున్నాడు. ఇది యెన్నికల్ల తతంగం. ఈ కమిటీల ద్వారా చిన్న చిన్న యిబ్బందులను, అవి యైనా స్వల్పంగానే తొలగిస్తూ పనివారలను యూనియన్ నుంచి మరల్చి, తమ కమిటీలవైపుకు తిప్పుకొని యూనియన్ను బలహీనపర్చుదామని కంపెనీ యజమానుల ఉద్దేశం. కాని వర్కర్సులో అధిక సంఖ్యాకులకు వీట్లయందు నమ్మకము యేమాత్రమునూ లేదు. వాటి నిజ స్వరూపాన్ని తెలుసుకున్నారు.

స్టాఫ్ కమిటీలయెడ యూనియన్ వైఖరి.

కాని యూనియన్ నాయకత్వం, వర్కర్సుయొక్క రోజువారీ ఆందోళనాన్ని పెంపు చేయడం ద్వారా వారి యిబ్బందులను తొలగించుటకు తీవ్ర కృషి చేయటం లేకపోవడమే కాకుండా, మామూలు మితవాద పంథా ప్రకారంగా అయినా వర్కర్సు యిబ్బందులను సక్రమ రీతిగా యేజంటుతోటి రిప్రెజెంటుచేస్తుండటం కూడా లేకపోవడంవల్ల, వర్కర్సులో కొంతమంది స్టాఫ్ కమిటీలవైపు మొగ్గుతున్నారు. మామూలు వర్కర్సే కాకుండా, యూనియన్ యొక్క సెంట్రల్ కమిటీ, బ్రాంచి కమిటీలలోని సభ్యులలో కొంతమంది కూడా స్టాఫ్ కమిటీ సభ్యులుగా పనిచేస్తున్నారు. వీరు యూనియన్‌లో బాధ్యత గల స్థానాలలో వుండికూడా పనివారల యిబ్బందులను గురించి యూనియన్‌ద్వారా ఆందోళన చేయవలసింది పోయి, "స్టాఫ్ కమిటీలలో మీ యిబ్బందులను పెడతామని" పనివారలకు చెప్తున్నారు.

యూనియన్ సభ్యులలో, మామూలు వర్కర్సులో యీ విధమైన ధోరణి వుండటం యూనియన్‌కు చాలా హానికరం. నాయకత్వం యెప్పుడో యీ ధోరణిని యూనియన్‌లో రానివ్వకుండా నుండవలసింది. ప్రారంభంలోనే పనివారలెవరూ స్టాఫ్‌కమిటీలలో పాల్గొనరాదనే నిర్ణయాన్ని చేసి, దానిననుసరించి వర్కర్సులో పనిచేసి యుండవలసింది. నాయకత్వం యింతవరకు అటువంటి నిర్ణయమే చేయలేదు. స్టాఫ్‌కమిటీలలో చేరకూడదని సెంట్రల్‌కమిటీనిర్ణయంలేనిప్రస్తుతపరిస్థితుల్లో స్టాఫ్‌కమిటీలలో చేరాలని, చేరకూడదని బ్రాంచెస్‌లో రెండుపక్షాలు బయలుదేరుతున్నాయి. వీటిమధ్యనున్న ఈబేధాభిప్రాయము బ్రాంచెస్‌యొక్క రోజువారీ పనికి అడ్డంకిగా నుంటున్నది. స్టాఫ్‌కమిటీల విషయంలో బ్రాంచెస్ అన్నీ ఒకే దృక్పధం ప్రకారం నుండేట్టు చేస్తే నేగాని యూనియన్ బలపడదు. కనుక యూనియన్ కేంద్రకమిటీల సమస్యను నిర్లక్ష్యం చేయకుండా, వీటిని బహిష్కరించాలనే నిర్ణయం చేసి యూనియన్‌లోని ఐక్యతను కాపాడాలి. కేవలం నిర్ణయమొకటి చేసి వూరుకున్నంత మాత్రాన, పనివారలు తమయొక్క యిబ్బందులను స్టాఫ్‌కమిటీలలో పెట్టుకుందామనే వ్యామోహంతో వుండకుండా వుండరు. వర్కర్సులో స్టాఫ్‌కమిటీలపట్ల వ్యామోహం పుట్టకుండా వుండాలంటే, నాయకత్వం వర్కర్సుయొక్క యిబ్బందుల విషయంలో తీవ్ర ఆందోళనాన్ని పెంపుచేసి, వాటియొక్క సత్వర నివారణకు కృషిచేస్తుండవలెను. ఆ కృషి ఫలితంగా వర్కర్సు యూనియన్ అంటిపెట్టుకొని వుంటారు.

కొందరి వాదనలు

స్టాఫ్‌కమిటీలలో చేరాలనే యూనియన్ సభ్యుల వాదనలివి.

1. స్టాఫ్ కమిటీలలో పాల్గొని వాటియొక్క నిజ స్వరూపాన్ని బయట పెట్టాలి.
2. స్టాఫ్ కమిటీల మీటింగులకు వెళ్ళటంద్వారా యూనియన్ ప్రచారాన్ని చేసుకోగల్గుతాం.
3. స్టాఫ్ కమిటీలద్వారా కూడా మన యిబ్బందులను పోగొట్టుకోటానికి ప్రయత్నం చేద్దాం.
4. మన యిబ్బందుల విషయం నాయకులు పట్టించుకోకపోతే, స్టాఫ్ కమిటీలద్వారా ప్రయత్నం చేసుకోక మరేమి చేయమంటారు ?

ఈ వాదనలను ఒకటొకటే పరిశీలిద్దాం. మొదటి వాదన; పనివారలందరు స్టాఫ్ కమిటీ వెంబడి పడిపోతున్నప్పుడు, వారిపిచ్చ వదల్చటానికిగాను, వాటిల్లో పాల్గొని, వర్కర్సు యిబ్బందుల మీద దెబ్బలాడుతూ వాటియొక్క బూటకత్వాన్ని వెలిబుచ్చటం అవసరమే. కాని వర్కర్సులో అధిక సంఖ్యాకులకు ఆ పిచ్చయేమీ లేదు. ఇప్పుడు స్టాఫ్ కమిటీలలో పనిచేస్తున్నదల్లా పై అధికారి దగ్గర సంబంధంలో వుండి వారి కటాక్షాన్ని సంపాయించుకుందామనుకునే వారలు, యూనియన్‌మీ చేయుటలేదని అసంతృప్తిచెందిన కొద్దిమంది అమాయకులు. కనుక అధిక సంఖ్యాక వర్కర్సందరు స్టాఫ్ కమిటీలనుంచి యెడంగావున్నప్పుడు, వాటిని బయట పెట్టాలనే దురభిప్రాయం పెట్టుకొని వాటిలో పాల్గొనటంవల్ల వర్కర్సులో వాటిమీద మరి త నమ్మకమును కల్గించినవార మగుతామేగాని స్టాఫ్ కమిటీలను భగ్నముచేసిన వారముకాము. యూనియన్‌కు వ్యతిరేకము చేసిన వారమగుతాం.

రెండవ వాదన మన యూనియన్ ప్రచారానికి స్టాఫ్ కమిటీల మీటింగు సందర్భములు యేమాత్రము సాయపడవు. స్టాఫ్ కమిటీ మీటింగులకు పట్టే రెండు రోజులలో మనమేమి యూనియన్ ప్రచారము చేయ కల్గుతాము ? అసలు ప్రచారము చేయుటకు అవకాశమే వుండదు. కొద్దిపాటి ప్రచారాన్ని చేయగల్గుదుమే అనుకుందాం, దానివల్ల మన యూనియన్ వర్కును యేమాత్రము అభివృద్ధి చేయలేము. యూనియన్ ప్రచారానికిగాను మనము స్టాఫ్ కమిటీలలో చేరనక్కర్లేదు. ఎక్కడికక్కడ యూనియన్ బ్రాంచెస్ వున్నాయి. యూనియన్ అభివృద్ధిచేయుట రోజువారీ కృషిమీద ఆధారపడియున్నది. మనము స్టాఫ్ కమిటీల పేరిట వెళ్ళి ప్రచారము చేయనక్కర్లేదు. ఈ రెండు వాదనలు చెప్పువారు వాస్తవానికి ఆ వాదనల ప్రకారం పని చేయలేకపోతున్నారు. ఆచరణలో వర్కర్సులో స్టాఫ్ కమిటీల వ్యామోహాన్ని పెంపుచేస్తున్నారు.

మూడు నాల్గు వాదనలు: నాయకత్వం పనివారల యిబ్బందులను నిర్లక్ష్యం చేయటంవల్ల వారిలో కలుగుతున్న అసంతృప్తి ఫలతంగా పై విధంగా వాదిస్తున్నారు. నాయకత్వం యిబ్బందులను నిర్లక్ష్యం చేస్తున్నదని స్టాఫ్ కమిటీలమీద నమ్మకాన్ని పెంచుకొని యూనియన్ను బలహీనపర్చుకోటం న్యాయమైన పని కాదు. యూనియన్‌లోనే వుండి, యే బ్రాంచికి ఆ బ్రాంచిలో స్వతంత్రంగా యిబ్బందుల విషయం ఆందోళనాన్ని పెంపుచేస్తూ మన యిబ్బందులను నిర్లక్ష్యం చేయనివ్వకుండా నాయకత్వంమీద ఒత్తిడి తీసుకొని రావలెను. ఆ విధంగా మనయూనియన్‌కు బలం చేకూర్చగల్గుతాం. పై నాలుగు వాదనలు స్టాఫ్ కమిటీలను బలిష్ఠ పరుస్తాయి. యూనియన్‌ను నాశనం కావిస్తాయి. స్టాఫ్ కమిటీలు బలపడటం అంటే, కంపెనీ యూనియనులకు లాభదాయకం. యూనియన్ బలహీన పడుటవల్ల నష్టపడేది వర్కర్సు. వర్కర్సు తమ యూనియన్ను బలిష్టపర్చే కర్తవ్యాలను నెరవేరుస్తుండాలి.

ఈ నెల 26, 27 తేదీలలో యూనియన్ వార్షిక మహా సభ జరుగనున్నది. నాయకత్వం యిప్పటికైన మేల్కొని రానున్న మహా సభలో స్టాఫ్ కమిటీలను యూనియన్ సభ్యులు బహిష్కరించాలనే నిర్ణయాన్ని చేయవలెను. అలాంటి నిర్ణయమనేది లేకుండా పనివారలను వారి యిష్టాయిష్టములకు వదలివేయటంవల్ల వర్కర్సులో చీలికలకు దారి తీస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని మహా సభకు హాజరగు ప్రతినిధులు పై నిర్ణయమునకు నాయకత్వము అంగీకరించేటట్లు ఒత్తిడి చేయవలెను.

కయ్యూరు శిక్షలు రద్దుకావాలి

ప. గో. జిల్లాలో

నర్సాపురం తాలూకా పండిత విల్లూరులో ఆగష్టు 31 న కమ్యూనిష్టు పార్టీకమిటి యాజమాన్యాన జరిగిన సభలో కయ్యూరురైతు నాయకుల మీదవిధించిన ఉరిశిక్షలను వెంటనే రద్దుచేసి వారిని విడుదల చెయవలసినదిగా తీర్మానం గావించబడింది.

సెప్టెంబరు 2 వ తేదీన తుందుర్రు చినక్షైస్తవ పేటలో యువజన సంఘ యాజమాన్యన జరిగిన సభలోపై తీర్మానమే ప్యాసు చేయబడింది, ప్రజల సంతకాలతో మహాజర్లుతయారు చేయబడినవి.

3-9-42 న చింతలపూడి తాలూకా శివపుర గ్రామ యువజన సంఘంచే సభ ఏర్పాటుచేయబడింది. 600 మంది ప్రజలు హాజరయ్యారు. పై తీర్మానం లాంటింది ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

భీమవరం తాలూకాలో 3-9-43 న కొందేపద్రులోను, 4 వ తేదీన నౌడూరులోను, 2 వ తేదీన జిన్నూరులోను, నర్సాపురం తాలూకాలో 3 వ తేదీన కొప్పర్రులోను, విల్లూరులోను జరిగిన సభల్లో ఇట్టితీర్మానాలే చేయబడ్డాయి.

సెప్టెంబరు 5 వ ఆచంటలో స్థానిక కమ్యూనిష్టు కమిటీ యాజమాన్యాన జరిగిన సభలో ఇట్టి తీర్మానమే చేయబడింది.

రైల్వే కార్మికుల సంచలనం

గుంటకల్లులో ఎం. ఎస్. ఎం. రైల్వేపనివారల సంఘ యాజమాన్యమున గత నెల 26 వ తేదీని బహిరంగసభ జరిగెను. కామ్రేడ్ యం. ముత్తుస్వామిగారు సభకధ్యక్షతవహించారు. పనివారలు సెలవులను గురించీ, ఓవర్‌టైమునుగురించీ, ఇతర కోర్కెలను గురించి, అడగకూడదనీ, అలా అడిగిన వారిని శిక్షించడానికే మిలిటరీ అక్కడికి వచ్చిందనీ, సబార్డినేట్ స్టాఫ్‌లో ముఖ్యంగా స్టేషన్‌మాష్టర్లు చేసే దుష్ప్రచారాన్ని రైల్వే కార్మికులు యెదుర్కోవాలని సభాధ్యక్షుడు హెచ్చరించాడు.

తర్వాత సభలో కొన్ని తీర్మానాలు గావించబడ్డాయి. కార్మికులకు అత్యవసర సమయాల్లలో సెలవులిచ్చి సకాలంలో రిలీఫ్ చేయాలనీ, రిలీఫ్ చేయడంలో పక్షపాతం చూపరాదనీ, కోరుతూ తీర్మానించబడింది. ట్రాఫిక్ కార్మిక కుటుంబాలు నివసించే స్థలంలో తగినన్ని నీటిపంపులు వేయించాలనీ; ట్రాన్సుఫర్లు-ప్రమోషన్లు చేయునప్పుడు ట్రాఫిక్ డిపార్టుమెంటులో వ్యాపించిన లంచగొండితనాన్ని నిర్మూలించాలనీ, పోర్టరు మేస్త్రీలకు యితర పోర్టర్లతోబాటు ఓవర్‌టైం ఎలవెన్సు యివ్వాలనీ, యిప్పుడున్న పాయింట్సు జమేదార్ల ఖాళీలలో రిలీవింగ్ జమేదార్లను ఖాయపరచి చాలాకాలంనుంచి పాయింట్సుమన్లుగా పనిచేసేవారికి రిలీవింగ్ ఛాన్సు యివ్వాలనీ కోరుతూ తీర్మానించబడింది. కార్మికులను అనేక కష్టాలకు గురి చేస్తూన్న అసిస్టెంటు యింజనీరును వెంటనే ట్రాన్సుఫర్ చేయాలనీ; మూడు సంవత్సరాలనుండి టెంపరరీ ఫిట్టర్లుగా పనిచేసేవారిని ఖాయపరచి, 6 నెలల సర్వీసు దాటిన టెంపరరీ పనివారిని ఖాయపరచి సబ్‌స్టిట్యూట్సును సర్వీసునుంచి ఆపకూడదనీ కూడా కోరుతూ సభలో తీర్మానించబడింది.

• • •

28-8-42 వ తారీఖున గుంటకల్ రైల్వే కార్మికులు పెద్ద ఊరేగింపు జరిపి, సాయంత్రం కామ్రేడ్ గోవిందులు అధ్యక్షతను బహిరంగ సభలో పాల్గొన్నారు. ఇప్పుడు రైల్వే కార్మికుల కిస్తూన్న యుద్ధ ఎలవెన్సు కార్మికుల కొనుగోలు శక్తిని వృద్ధిచేయదనియు, కార్మికులలో విభేదాలు కలిగించే 'జోనల్ సిస్టం' రద్దు కావాలనియు, ధరల హెచ్చుదల కనుగుణ్యంగా ఎలవెన్సు యివ్వాలని రైల్వేబోర్డుపై అఖిల భారత రైల్వే పనివారల సమ్మేళనం ఒత్తిడి తీసుకురావాలనియు, సభలో తీర్మానించబడింది.

• • •

గుంటకల్ బ్రాంచి యాజమాన్యమున 30-8-42 వ తేదీని చాకర్లపల్లి సెక్షన్ మహాసభ పెనుకొండ వద్ద జరిగెను. కామ్రేడ్ ఫకురుద్దీన్ సభాధ్యక్షుడు. జాతీయ నాయకులను వెంటనే విడుదలచేసి జాతీయప్రభుత్వాన్ని నిర్మించాలని, ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ తీర్మానించబడెను. ఎలవెన్సు యిచ్చేవిషయంలో జోనల్ పద్ధతికి బదులు రూ 150 ల లోపు జీతం తీయు ప్రతి రైల్వే కార్మికునికీ రు 12 చొప్పున ఎలవెన్సు యివ్వాలనీ; కార్మికుల జీతంలో యుద్ధ ఫండును మినహాయించరాదనీ; గాంగు పనివారందరికీ ఓవర్‌టైం అలవెన్సు యివ్వాలనీ; పెనుగొండ పంపర్లు రోజు 1 కి 18, 20 గంటల చొప్పున పనిచేయవలసి వస్తూన్నందున మరొక యిద్దరిని నియమించవలసిందనీ- కోరుతూ సభలో తీర్మానించబడింది.

రాజమండ్రి రైల్వే కార్మికుల కోర్కెలు

ఈ నెల 6 వ తారీఖున శ్రీ పున్నారెడ్డిగారి అధ్యక్షత క్రింద రాజమండ్రి బ్రాంచి రైల్వే కార్మికులు సమావేశమై 26, 27 తేదీలలో బెజవాడలో జరుగనున్న ఎం. ఎస్. ఎం. రైల్వే పనివారల వార్షిక సమావేశానికి 11 గురు ప్రతినిధులను యెన్నుకున్నారు.

రైల్వే అధికారులు జోనల్ పద్ధతిని రద్దుపరచి యుద్ధ అలవెన్సును యిప్పటికంటె హెచ్చింపవలసిందనీ, బెజవాడ డిస్ట్రిక్టులో ప్రమోషన్లు సీనియర్లకు కాకుండా జూనియర్లకు ఇస్తూ అన్యాయం చేస్తున్నారు కొబట్టి, యీ విధానాన్ని ఆపుజేయవలసిందిగా కంపెనీ ఏజంటును కోరుతూ తీర్మానించబడింది.

మ్యునిసిపల్ కార్మికులకు యుద్ధ అలవెన్సు కావాలి.

ఆంధ్ర రాష్ట్ర మ్యునిసిపల్ అండ్ లోకల్‌బోర్డ్సు కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి ఎల్. వెంకటరత్నం గా రిట్లు వ్రాస్తున్నారు:—

ఆగష్టు 28 వ తారీఖున మద్రాసు ప్రభుత్వం నెలకు రు 39 ల జీతం గల ప్రభుత్వోద్యోగులకు రు 4-8-0 చొప్పున యుద్ధ అలవెన్సు ప్రకటించింది. మద్రాసు కార్పొరేషన్ కార్మికులు సమ్మె ఫలితంగా పొందిన యీ అలవెన్సు తప్ప మిగతా ప్రదేశాలలో యెచ్చటా మ్యునిసిపల్ అండ్ లోకల్‌బోర్డ్సు కార్మికులకు ప్రభుత్వం పై అలవెన్సును అమలుపరచ లేదు. యుద్ధ అలవెన్సు కొరకు వివిధ మ్యునిసిపాలిటీలలో కార్మికులు తమ తమ అధికారులతో పోరాటాలు సాగిస్తూవున్నారు. బెజవాడ మ్యునిసిపల్ కౌన్సిల్‌వారు

కార్మిక సమస్యలు

1—0—0 కు 0—4—0 చొప్పున యుద్ధ అలవెన్సుకు అంగీకరించి నప్పటికీ, ప్రభుత్వము మాత్రం యింకా సంకోచిస్తూనే వుంది. ఇది చాలా ఘోరం. ఒకవైపున ప్రభుత్వం మునిసిపల్ కార్మికులు రైల్వే కార్మికులు అవురసర్వీసుకుచెందిన వారిని ప్రకటించుతారు. మరొకవైపున రైల్వేకార్మికులకిచ్చిన సదుపాయాలనైనా వీరికి వర్తింప జేయరు. ఫాసిస్టు హంతకుల దాడినుండి మన దేశాన్ని రక్షించుకోవడంలో మ్యునిసిపల్ కార్మికులు ప్రముఖ పాత్రను వహించుతారు. అట్టివారిని ప్రభుత్వం రెచ్చగొట్టి అశాంతిని వ్యాపింపజేయడం చాలా అరిష్టదాయకం. వెంటనే కనీసం పై స్కేలు ప్రకారం యుద్ధ అలవెన్సును మ్యునిసిపల్ కార్మికులకు వర్తింపజేయాలి. ఈ కనీసపు హక్కుకై కార్మికులెంత త్యాగానికైనా సిద్ధంగా వున్నారు. ఇట్టి పరిస్థితులలో ప్రభుత్వం అశాంతికి దోహద మీయవద్దని హెచ్చరిస్తున్నాను.

ఏలూరు మ్యునిసిపల్ కార్మికులు

రాష్ట్ర మ్యునిసిపల్ వర్కర్సు సంఘాధ్యక్షుడైన కామ్రేడ్ తేలప్రోలు వెంకటసుబ్బారావుగారిని వెంటనే విడుదల చేయవసిందని ప్రభుత్వాన్ని కోరుచు 30-8-42 వ తేదీని జరిగిన ఏలూరు మ్యునిసిపల్ వర్కర్సు యూనియన్ కార్యవర్గ సమావేశం తీర్మానించింది. సంఘయాజమాన్యాన ఎ. ఆర్. పి. వాలంటీరుదళం, ప్రథమ చికిత్స, వ్యాయామ క్రీడలు, స్పోర్ట్సు నేర్పుటకు కూడా తీర్మానించబడింది.

కాకినాడలో కార్మికులకు జరిగే అన్యాయాలు

1939 వ సంవత్సరంలో మద్రాసు ప్రభుత్వ లేబర్ కమీషనర్ యొక్క తీర్పు ప్రకారం, పీచు కూలీలకు ఒక్కొక్క హండ్రెడ్ వెయిట్‌కి 10 మొదలు 14 అణాలవరకూ కూలి యివ్వాలి. కాని, యజమానులు దీన్ని ఉల్లంఘించి 1 అణా మొదలు 2 అణాల వంతున కూలి తగ్గించివేశారు. తీర్పు ప్రకారమే రేట్లు తమకు ముట్టినట్లు కార్మికులచే సంతకాలు పెట్టించుకొంటున్నారు. మేస్త్రీల లంచగొండితనం మొదలైన బాధలుకూడా యెన్నో వున్నాయి.

లేబర్ కమీషనర్ యొక్క సమక్షంలో బెలింగ్‌ప్రెస్ యజమానులు కార్మికులకు రోజు 1కి 0-7-6 వంతున యివ్వడాని కంగీకరించారు. కాని నేడు రోజు 1కి 0—3—0 వంతునమాత్రమే యిస్తున్నారు.

పాకీపనివారు కూడా అనేక కష్టాలతో బాధపడుతున్నారు. నెలరోజులక్రితం మ్యునిసిపాలిటీఅధికారులు పనివారలకు 2 నెలల జీతం విలువ గల బియ్యం వగైరా ఆహార దార్థాలు, అడ్వాన్సుగా యిస్తామన్నారు. కాని నేటివరకు యివ్వలేదు. ఒక్కొక్కనికి దొడ్ల సంఖ్య తగ్గించాలనీ, బండ్లకు ఒక్కొక్కదానికి యిద్దరు వంతున యివ్వాలనీ, సరియైన దుస్తులు సప్లయి చేయాలనీ, యింకా ఇతర కోర్కెలకై కార్మికులు ఆందోళన చేస్తున్నారు.

ఇక ఉప్పు కూలీల విషయం - వీరికి ఒక్కొక్కనికి రోజు 1కి 0—6—0 కూలి యివ్వాలని యిదివరలో లేబర్ కమీషనర్ యొక్క నిర్ణయం. కాని నేడు కంట్రాక్టరులు 0—1—0 మొదలు 0—3—0 వరకు మాత్రమే యిస్తున్నారు.

కార్మికులకు ప్రభుత్వం యుద్ధ అలవెన్సు లిచ్చి కొంతవరకైనా వారి కష్టాలను గుర్తించుతూంటే కాకినాడలో యిందుకు విరుద్ధంగా కూలి రేట్లను యజమానులు తగ్గించివేస్తున్నారు. వారి హక్కులకై యిటీవల విడుదల చేయబడిన కామ్రేడ్ సి. వి. కె. రావుగారు పాటుపడుతున్నారు. ఆయనను అరెస్టుచేసి కార్మికులను రెచ్చగొట్టారు. ఆయన విడుదలకై 3 వ తేదీని స్థానిక కమ్యూనిస్టులు కలెక్టరును కలుసుకొని మాట్లాడారు. కమ్యూనిస్టులు కూలీలను ఉద్రేకపరుస్తున్నారనీ, కమ్యూనిష్టులు అసలు ఫాసిస్టువ్యతిరేకులే కారనీ, కలెక్టరు కోపంగా జవాబు చెప్పాడట. రావుగారికి జామీను కొరకు పిటీషన్ పెడితే, మేజస్ట్రీటు జామీను నిరాకరించాడట.

ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీపై నిషేధాన్ని తొలగించినప్పటికీ కమ్యూనిష్టుల యెడల ప్రతి జిల్లాలోను స్థానికాధికారులు అవలంబించే విధానం చూస్తే, ప్రమాద పరిస్థితులకు దారి తీసేటట్లు కనుపిస్తోంది.

అధిక ధరలు

6-9-42 తేదీన ఏలూరులో వివిధ కూలీ సంఘాల ప్రతినిధులు కామ్రేడ్స్ గారపాటి సత్యనారాయణ, పేచేటి వెంకటరత్నం జిల్లా కలక్టరుగారివద్దకు రాయబారం వెళ్ళి అధిక ధరలను గురించి మాట్లాడినమీదట జిల్లా కలక్టరుగారు పట్నంలోవున్న బియ్యం మిల్లుల వారిని, కిర్సనాయిలు వర్తకులను పిలిపించి మాట్లాడి కిర్సనాయలు పట్నంలో కూలీలకు అందుబాటులో వుండేలాగు మామూలుగా అమ్మే 10 డబ్బాలుగాక యింకా అదనంగా మొత్తం 20 డబ్బాలు రోజుకు అమ్మాలనీ అందరికీ రశీదులుకూడా యివ్వాలని చెప్పారు. ఆ ప్రకారం వెంటనే అమలు జరపాలని కూడా హెచ్చరించారు.

బియ్యం యిదివరకు అనగా నాలుగు రోజులక్రితం వరకు రూపాయికి 5½ శేర్లు మాత్రం అమ్మబడుతున్నాయి. బియ్యం వర్తకులతో కలక్టరుగారు మాట్లాడి రూపాయికి ఏడు శేర్లు అమ్మాలని నిర్ణయించారు. ఆప్రకారం అమ్మబడుతున్నాయి. కాని ఈ చౌక డిపోలు కూలీలుండే ప్రదేశంలో, సమీపంలో ఏర్పరుచుట చాల అవుసరమని కూడా కలక్టరుగార్కి చెప్పబడింది. ఆ ప్రకారం యింకా ఏర్పరచలేదు. కూలీలు నివసించే ప్రదేశాలకు సమీపంలో యిట్టి చౌక డిపోలు పెట్టుటవల్ల ఎంతో వుపయోగముండును. ఎందువల్లనంటే అలా ఏర్పరచక ఎక్కడో రెండు మూడు చోట్ల మాత్రమే అట్టి డిపోలు వుంటే, పట్టణంలోనున్న ప్రజలందరూ అచోట్లకే ఎక్కువ గుమి కూడటం సామానులకొరకు త్రోసుకోడం వగైరాలు జరుగుతున్నాయి. అలాంటివి ఏమి జరగకుండా వుండాలంటే అన్ని ప్రాంతాలలోనూ చౌక డిపోలు పెట్టించవలసిన అవసరమున్నది.

కమ్యూనిస్టుల అరెస్టులు

ఫాసిస్టు పెనుభూతాలను యెదుర్కోవాలని ప్రతి చోట తీవ్రప్రచారం చేస్తూ అందుకు కావలసిన పరిస్థితులను కల్పించడానికి తీవ్రకృషి చేస్తూన్న కమ్యూనిస్టులను ఇంచుమించు అన్ని జిల్లాలలోను పోలీసులు అరెస్టు చేస్తున్నారు.

తూర్పు గోదావరి

కాకినాడకు సమీపంలోవున్న ఉప్పు కొఠారులలో కార్మికులు తమ కనీస కోర్కెలకై సమ్మె ప్రారంభించారు. సమ్మెదారుల తరఫున కామ్రేడ్సు సి. వి. కె. రావు, పి. ఎస్. శర్మ, జిల్లా కలెక్టరుతో సంప్రతిస్తూ సమ్మెను పరిష్కారం చేయడానికి కృషిచేస్తూంటే, పోలీసు అధికారులు వారిద్దరినీ సెప్టెంబరు 1 వ తేదీని అరెస్టు చేశారు. వీరిని రిమాండులో ఇంటర్వ్యూ చేయడానికి వచ్చిన కామ్రేడ్ పెన్మెత్స సూర్యనారాయణ గారిని కూడా 2 వ తేదీని అరెస్టు చేశారు.

రాజోలు తాలుకాలో కామ్రేడ్ కె. ప్రకాశరావు, మరి ముగ్గురు కమ్యూనిష్టులు, జపాను దాడి యొక్క ప్రమాదాలను గురించి ప్రజలలో ప్రబోధం చేస్తూ అబద్ధపు పుకారులను నమ్మవద్దనీ, పోలీసులచే రెచ్చగొట్టబడి అరాజక చర్యలకు దిగవద్దనీ, ప్రచారం చేస్తున్నారు. వారిని పోలీసులు అరెస్టు చేశారు.

గుంటూరు జిల్లా

ఈ నెల 5 వ తేదీని గుంటూరు జిల్లా విద్యార్థి సంఘ ఆర్గనైజరు, కమ్యూనిష్టు ఐన కామ్రేడ్ మోటూరి కట్టయ్యగారిని పోలీసులు అరెస్టు చేశారు. మరునాడు ఆయన సామానును సోదా చేశారు. కాని ఏవిధమైన నిషిద్ధ గ్రంధాలు దొరకలేదు. జిల్లా ఫాసిస్టు వ్యతిరేక ప్రచార కేంద్రానికి కార్యదర్శిగా పని చేస్తూన్న కామ్రేడ్ ప్రతాప రామ సుబ్బయ్య గారిని కూడా 5 వ తేదిని అరెస్టు చేశారు. 6వ తారీఖున పట్టణ పార్టీ కమిటీ కార్యదర్శి కంభంపాటి శ్రీరామమూర్తిని గూడా అరెస్టు చేశారు.

ఇంతకుముందు గుంటూరు పట్టణ విద్యార్థి సంఘ కార్యదర్శి ఎస్. టి. రంగాచారిగారిని, జిల్లాలో బుర్రకథలకు ప్రసిద్ధి పొందిన చింతల సూర్యనారాయణగారిని, స్థానిక పోలీసులు అరెస్టు చేశారు.

కామ్రేడ్ పి. వి. శివయ్యగారిపై వారంట్లు ఉపసంహరించుకో బడిందన్న వార్త విని, ఆయన బహిరంగంగా పని ప్రారంభించారు. సత్తెనపల్లిలో ఆయనను, మరి యిద్దరు కమ్యూనిస్టు ప్రచారకులతోబాటు అరెస్టుచేశారు. వారు: కామ్రేడ్ శ్రీ గిరిరాజు సత్యనారాయణ, మోటూరి పరంధామయ్య.

కృష్ణా జిల్లా

గుడివాడ తాలూకా మోపర్రులో ఎర్రపల్లి వెంకట్రావుగారిని యిటీవల పోలీసులు అరెస్టు చేశారు.

సుమారు 9 నెలలనుంచి గుడివాడ సబ్ జెయిల్‌లో నిర్బంధించబడిన కామ్రేడ్ గద్దె లింగయ్యగారికి 2 సం॥ పిడుకిటి మాధవరావు గారికి 1 సం॥ శిక్ష విధించారు. వారిద్దరినీ బళ్ళారి జైలుకు తీసుకెళ్ళారు.

నిర్బంధవిధానం ఫాసిజానికి దారితీస్తుంది

కామ్రేడ్ జి. రాధాకృష్ణమూర్తి, బి. ఏ., బి. యల్.,

దేశం అంతా ఒక్కసారి భగ్గుమంది. సుమారు ఒకనెల రోజుల క్రిందట. దీనికి పూర్తి కారకులు బాధ్యతారహిత సామ్రాజ్యవాద ప్రభుత్వం.

అహంకారం, అంధత్వం ఇది ప్రస్తుత ప్రభుత్వం.

అహంకారంతో కాలవాహినిని, ప్రపంచ చారిత్రక శక్తులని ఎదుర్కొంటా నంటుంది అహంకారంతో, చరిత్రలో కనివిని ఎరుగని క్లిష్ట తమ పరిస్థితులలో, జాతీయ నాయకులను బందీ చేసింది; భారత స్వాతంత్ర్యపోరాట స్వరూపమైన కాంగ్రెసు సంస్థను చట్ట విరుద్ధమని ప్రకటించింది; క్రూకటి వేళ్ళతో పాతుకొని పోయిన మన జాతీయోద్యంపై రాక్షస దెబ్బ తీసింది. అంధత్వంతో, మలయా, బర్మా గుణపాఠాల్ని కాలదన్నింది; అంధత్వంతో భారతదేశ పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, ప్రపంచప్రజలకు నమ్మకంచెప్పుతూంది. ఈ అంధత్వంతోనే ప్రజా సహకారం లేకుండా ఫాసిజాన్ని నాశనం చేయగల మనుకుంటూంది.

ఒకప్రక్క హద్దూ పద్దూ లేని లాఠీ ప్రయోగం, విజ్ జ్ మనే గుండ్లవర్షం, ఉక్కిరి బిక్కిరిచేసే బాష్పవాయుప్రయోగం; స్వాతంత్ర్య చిహ్నాలను రూపుమాపే ఆర్డినెన్సులు, మృత్యు నృత్యం చేస్తున్న పోలీసు ఉద్యోగులు, అయాచితంగా వచ్చిన అదనుతో దేశవిద్రోహం చేస్తున్న పంచమదళం—

మరొక ప్రక్క: 'వరదలై పారుతున్న సామ్రాజ్య వ్యతిరేక భావం, వివక్షత కోల్పోయిన జాతీయ ద్వేషాగ్ని, ఆత్మహత్యాకరమైన జాతీయ రక్షణా వినాశక చర్యలు, హరతాళాలు, సమ్మెలు, లూటీలు, తగులపెట్టటాలు.

మరొక ప్రక్క, భారత కమ్యూనిష్టు పార్టీ, యువజన సంఘం, రైతు సంఘం, అధ్వర్యం క్రింద జరిగే నిర్మాణ యుక్తమైన, శాంతియుతమైన సామ్రాజ్య నిరంకుశ నిరసన, జాతీయ వాంఛా ప్రచారం, జాతీయ ఐక్యతా ఉద్బోధం, మహజర్లు, విజ్ఞప్తులు, సభలు, ప్రదర్శనాలు, వీథి వీథి ప్రచారాలు, ఇది ప్రస్తుత భారత దేశం.

మనకు కావలసింది - జాతీయ ప్రభుత్వం. ఫాసిస్టు వ్యతిరేక జాతీయ ప్రతిఘటన. దీనికి ఒకే ఒక సాధన జాతీయ ఐక్యత.

సామ్రాజ్యవాద ప్రభుత్వానికి కావలసింది- భారత జాతీయ బానిసత్వం, జాతీయోద్యమాన్ని రూపు మాపటం, జాతీయ కాంగ్రెసు వ్యతిరేక రాజకీయ సంఘటన. దీనికి ఆయుధం, ప్రజల్ని రెచ్చగొట్టి, నిర్బంధ విధానాన్ని విచ్చలవిడిగా జారీ చేయడం.

వివక్షతలేని, గుడ్డి ఉద్రేకంలో కొట్టుకు పోయే ప్రజా బాహుళ్యానికి కావలసింది- దెబ్బకు దెబ్బ, భీషణ ప్రతిహింస, ఆత్మ వినాశక విధ్వంసం.

ఫాసిస్టు జోహుకుంలైన పంచమదళానికి కావలిసింది— ఈ దైవమిచ్చిన అవకాశాన్ని ఉపయోగం చేసుకోటం, రెచ్చగొట్టబడిన ప్రజల్ని అరాజకంలోకి దింపటం, జాతీయ రక్షణాశక్తిని భగ్నం చేయడం, ప్రపంచప్రజానీకానికి పరమశత్రువులైన ఫాసిష్టు నరహంతలకు ద్వారాలు తెరచి ఉంచటం.

ఇట్టి భీషణ పరిస్థితులలో నిర్మాణబద్ధమై, క్రోధంలో వివేకాన్ని చంపుకోనని యువజన సంఘాలు, విద్యార్థిసంఘాలు, కమ్యూనిస్టు పార్టీ శాఖలు ఏమిచెప్పుతున్నాయి?

"తర్కశ నిరంకుశత్వానికి జబాబు గుడ్డి ఉద్రేకంకాదు.

లాఠీలకు జబాబు లూటీలుగావు.

పోలీసుకాల్పులకు జబాబు స్టేషన్ల కాల్పులు కాదు.

జాతీయ ప్రభుత్వానికి బదులు అరాచకం వస్తోంది. జాతీయ ఐక్యతకు బదులు జాతీయ విచ్ఛిన్నం వస్తోంది. జాతీయ ప్రతిఘటనకు బదులు జాతీయ నిస్సహాయత వస్తోంది.

సరే! ఇక మరి మార్గం? ఒకటి. నిర్మాణ యుక్తంగా, పోలీసు కుతంత్రాల్లో చిక్కకుండా, ప్రజాందోళన గావించటం, ప్రభుత్వ నిర్బంధవిధానాన్ని ఖండించడం, నాయకులను విడుదల చేయమని కోరడం.

రెండు. ఎప్పుడూ లేని ప్రజా సమీకరణ గావించడం, అట్లా పుట్టిన ప్రజాశక్తితో, ఒక ప్రక్క జాతీయైక్యతకై రాజకీయ పార్టీలు, నాయకులపై ఒత్తిడి తీసుకు రావడం; మరొక ప్రక్క జాతీయ స్వాతంత్ర్యాన్ని గుర్తించి, జాతీయ నాయకుల్ని విడుదలచేసి, జాతీయ ప్రభుత్వానికి మార్గం కల్గించటానికి, జాతీయ రక్షణా కార్యాలను హెచ్చించటానికి, ప్రభుత్వంపై అప్రతిహతమైన ఒత్తిడితీసుకురావడం"

★

క్రిష్ణా జిల్లా

స్థానిక, యువజన, రైతుసంఘాల యాజమాన్యంక్రింద, ఈ క్రింది చోట్లలో నిరసన సభలు జరిగాయి—

గుడ్లవల్లేరు, తోటరావులపాడు, చింతలపాడు, తుర్లపాడు, నందిగామ, నేలమర్రి, మాధవరం, నరసింహులగూడెం, సిరిపురం, మునగాల, మోపిదేవి, బొడ్డపాడు, వేములపల్లి, వానపాముల, పెదప్రోలు.

2500 కు పైగా రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు. సుమారు 24 గురు ఉపన్యసించారు. ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని ఖండించారు నాయకులను విడుదల చేయమని కోరారు. జాతీయ వాంఛకు, జాతీయ ఐక్యత సాధనం అని నచ్చచెప్పారు. కొన్నిచోట్ల ప్రభుత్వానికి మహజర్లను పంపారు.

గుంటూరు జిల్లా

క్రాప, జూపూడి, తురుమెళ్ళ, గ్రామాలలో స్థానిక రైతు, యువజన సంఘ అధ్వర్యం క్రింద నిరసన సభలు జరిగాయి.

షుమారు 500 మంది ఈ సభలలో హాజరు ఐనారు. 8 మంది ఉపన్యాసకులు, కమ్యూనిష్టు దృక్పథంలో మాట్లాడుతూ ప్రస్తుత కర్తవ్యం విపులంగా చెప్పుతూ తీర్మానాలను గావించారు.

తీర్మానాల సారాంశం నిర్బంధ విధాన 'ఖండన', జాతీయ నాయకుల విముచల, జాతీయ ప్రభుత్వస్థాపన.

నెల్లూరు జిల్లా

ఈ జిల్లాలో బిట్రగుంట, ఇందుపూరు, తలమంచిలి, ఊటుకూరు, మోచేగుంట, పేర్లపల్లె, దిదవాలూరు, వేగూరు, వెంకటగిరి, మొదలగు స్థలాల్లో, కమ్యూనిష్టుపార్టీ, కార్మిక, మొదలగు సంస్థల యాజమాన్యంక్రింద నిరసన సభలు జరిగాయి.

15 మందికి పైగా ఉపన్యాసకులు, 1500 మంది ప్రజలకు, కమ్యూనిష్టు పంథా ననుసరించి ప్రస్తుత కర్తవ్యాన్ని బోధించారు. కమ్యూనిష్టు నినాదాలైన

"నాయకులను విడుదలచేయాలి."

"సంప్రదింపులు ఆరంభించాలి."

"నిర్బంధం ఆపివేయాలి."

"భారత స్వాతంత్ర్యం గుర్తించాలి."

"జాతీయ ప్రభుత్వం అమలు జరుపాలి."

"జాతీయ ఐక్యత కావాలి"? అను నినాదాలను ఇచ్చారు.

పశ్చిమ గోదావరి

ఆచంట, తుందుర్రు, తణుకు, శివపురం, కొప్పరు, కోరుమిల్లి, దండగర్ర, ఏలూరు, చాటపర్రు, పందిత విల్లూరు, కొందోపాడు మొదలగు ఊళ్ళల్లా నిరసనసభలు జరిగాయి.

దాదాపు 5,000 మంది ఈ సభలలో పాల్గొన్నారు. 30 మందికి పైగా మాట్లాడారు. ఇందులో విద్యార్థులు, రైతులు, యువజన సంఘంవారు, కమ్యూనిస్టులు పాల్గొన్నారు.

కొన్ని చోట్ల మహజర్లు పంపబడ్డాయి. బుర్రకథలు చెప్పబడ్డాయి.

ఏలూరులో మూడు రోజులు వరుసగా, మూడుచోట్ల వీధి మీటింగులు జరిగాయి. కమ్యూనిష్టు పంథా ప్రచారం చాలా జోరుగా సాగించబడ్డది.

★

ఈమధ్యనే ప్రభుత్వంచే వారంట్లు ఉపసంహరించుకోబడిన కామ్రేడ్స్ ఉద్దరాజు రామం, పేరేప మృత్యుంజయుడు, దాట్ల సూర్యనారాయణరాజు, సంకా అప్పారావులు మీటింగులలో ఉపన్యసించారు.

కడప జిల్లా

కడప, గజ్జలకొండ, ఉమ్మారెడ్డిపాలెం లలో నిరసన సభలు జరిగాయి.

500 మందిపైగా హాజరయారు. 6 మందికి పైగా ఉపన్యసించారు. ఉమ్మారెడ్డిపాలెంలో 100 పైగా మహజరు పంపారు.

విశాఖపట్టణం

పర్లాకిమిడి, విశాఖపట్టణం, నెల్లిమర్లలో కమ్యూనిష్టుపార్టీ, నెల్లిమర్ల లేబర్‌యూనియన్ వైజాగ్ హార్బరు వర్కర్ల యూనియన్ యాజమాన్యం క్రింద సభలు జరిగాయి.

ప్రతిచోట కమ్యూనిస్టు దృక్పథం బాగా వివరించబడింది దాని ననుసరించి తీర్మానాలు గావించబడ్డాయి.

నెల్లిమర్లలో రాయిస్టులకు శృంగభంగం ఐంది. వీరు కమ్యూనిస్టులు సమావేశపరచే మీటింగు భగ్నం చేయడానికి సర్వ విధాల ప్రయత్నించారు. (లేబరు యూనియన్ అధ్యక్షుడు ఒక రాయిస్టు.) మీటింగు ఉందని చాటించి, సమయానికి లేదన్నారు. కాని కమ్యూనిస్టు వర్కర్లు మిల్లు గేట్లవద్ద ప్రచారం చేసి 400 మందిని సమావేశపరచారు. జోరున వర్షం పడుతున్నా, రెండు గంటలు వుపన్యాసాలు శ్రద్ధతో విన్నారు వర్కర్లు.

ధరల కంట్రోలుకై ఆందోళన

ప॥ గోదావరి జిల్లాలో ప్రతి పట్టణంలోను, పల్లెలోను అహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగిపోయి, ప్రజలంతా ముఖ్యంగా వ్యవసాయ కూలీలు అనేక బాధలకు లోనుగావలసి వస్తోంది. ఈ సందర్భంలో 15-8-42 వ తేదీని ప॥ గోదావరి జిల్లా వ్యవసాయ కూలీ సంఘాధ్యక్షుడైన కె. గమానియల్‌గారు జిల్లా కలెక్టరుకు పిటిషన్ పెట్టారు. అందులో ప్రభుత్వం జిల్లాలో చాలాచోట్ల చౌక ధరల ఆహారపదార్థ విక్రయ డిపోలను పెట్టించాలని కోరారు. ఇదే విధంగా 26 వ తారీఖున గమానియల్‌గారు, మరి యిద్దరు కూలీ సంఘ ప్రతినిధులు కలెక్టరుకు ఒక మెమోరాండం సమర్పించారు. తరువాత 11-9-42 వ తేదీని జిల్లా వ్యవసాయ కూలీ సంఘం తరఫున కామ్రేడ్సు గారపాటి సత్యనారాయణ, పేరేప మృత్యుంజయుడు జిల్లా కలెక్టరును సందర్శించి, మరొక మెమోరాండం సమర్పించారు. అందులో ధనికుల వద్ద, భూస్వాములవద్ద విరాళములు వసూలు చేసి ప్రభుత్వం ప్రతి గ్రామంలోను కో ఆపరేటివ్‌స్టోర్స్‌నైనా స్థాపించవలసిందనికోరారు.

ఈ ఆందోళన ఫలితంగా ప్రభుత్వం కొన్ని గ్రామాలలో చౌకధరల డిపోలు పెట్టిస్తోంది.

గుడ్లవల్లేరు

27-8-42 న గుడ్లవల్లేరు లాకు మార్కెటింగు సెంటరులో ఒక వర్తకుడు కిరసనాయిలు డబ్బాను రు 6-4-0 కు అమ్ముచుండగా పట్టుకొని కేసుపెట్టబడింది. కంట్రోల్ ధరలకు అమ్ముటకు సరకు సప్లై చేసినట్లయితే కో-ఆపరేటివ్ స్టోర్సు స్థాపించుకొంటాం అని పురజనులు డిప్యూటీ కలెక్టరుగారికి అర్జీ పెట్టుకున్నారు.

29-8-42 న గుడ్లవల్లేరు ఫిర్కా రివెన్యూ ఇన్‌స్పెక్టరుగారు కవుతరం వచ్చినప్పుడు కూలీలు కిరసనాయిలు దొరకడంలేదని ఆందోళన చేశారు. వెంటనే సుమారు 5 డబ్బాల కిరసనాయిలు వర్తకులవద్ద తీసుకొని, సీసా 1 కి 0-3-0 చొ॥న కూలీలకు యివ్వబడించి.

కాకినాడ

అగష్టు 30 వ తారీఖున ఒక షావుకారు 60 డబ్బాల కిరసనాయిలు దొంగతనంగా పడవపై గ్రామాంతరం పంపివేస్తూంటే స్థానిక కమ్యూనిష్టులు యీ సంగతిని పోలీసులకు రిపోర్టు చేశారు. పోలీసులు వర్తకులతో యేకమై, కలెక్టరు యొక్క ఉత్తరువు ఉన్నదని జవాబు చెప్పారు. ఈ విషయాన్ని కామ్రేడ్సు జిల్లా కలెక్టరుకు కంప్లెయిన్ చేశారు. తానట్టి ఉత్తరువు యివ్వలేదని చెపుతూ, కిరసనాయిల్ డబ్బాలను పట్టుకోమని ఆర్డర్ చేశాడు. ఆ 60 డబ్బాలు తిరిగి కాకినాడకు తీసుకురాబడ్డాయి.

నాయుడుపేట

ఈ గ్రామ పేదలు స్థానిక మాజిస్ట్రేట్ వద్దకు 9-9-42 వ తేదీని రాయబారం వెళ్ళి ప్రభుత్వమే చౌకధరల డిపోను పెట్టించాలని కోరారు. బియ్యం రూపాయకు 5 శేర్లకు బదులు 6 శేర్లు చొప్పున అమ్మబడుతాయని మేజస్ట్రేటు జవాబు చెప్పాడు. ప్రభుత్వ డిపోను గురించి 15 రోజుల తరువాత పరిస్థితులనుబట్టి నిర్ణయిస్తామని చెప్పాడు.

ముదినేపల్లి, గుడ్లవల్లేరు ఫిర్కాలు

9-9-42 మొదలు 20-9-42 వరకు యీ రెండు ఫిర్కాలలోను కమ్యూనిష్టుపార్టీ, రైతు సంఘాల యాజమాన్యాన అధికధరల కంట్రోలు కావాలని ప్రచారం చేస్తూ యాత్రాదళం ఒకటి బయలుదేరి సంచారం చేస్తోంది. ప్రతి 2000 జనాభా గల సెంటరుకు ఒక కో ఆపరేటివ్ స్టోరు స్థాపించబడాలని ప్రభుత్వాన్ని కోరుతూ మెమోరాండంపై ప్రజలు సంతకాలు చేస్తున్నారు. జాతీయ నాయకుల విడుదలకై కూడా యీ దళం తీవ్రాందోళన చేస్తోంది. కామ్రేడ్ పొట్లూరి వీర రాఘవస్వామి దళాధిపతి.

తుందుర్రు

గ్రామ యువజన సంఘ యాజమాన్యాన 2-9-42 వ తేదీన కామ్రేడ్ గోవాడ నిరీక్షణ రావు, కొందరు వ్యవసాయ కూలీలు సబ్ కలెక్టరు కొక మెమోరాండమును సమర్పించారు; అందులో ఆహార పదార్థాల ధరలను కంట్రోల్ చేయవలసిందని, వర్తకుల అధిక లాభాలను అరికట్టవలసిందనీ కోరారు. ఒక కో ఆపరేటివ్ స్టోర్సుకూడా స్థాపించాలని చెప్పారు. సబ్ కలెక్టరు స్థానిక షాహుకార్లను సమావేశపరచి సరియైన ధరలకు అమ్మనిచో చర్య తీసుకుంటామని హెచ్చరించాడు. కూలీలకు కో ఆపరేటివ్ బ్యాంకులో అప్పులివ్వవలసిందని బ్యాంక్ అధ్యక్షునితో చెప్పాడు.

ఇది జరిగిన తరవాత వర్తకుల అన్యాయాలు కొంత తగ్గాయి.

కయ్యూరు ఉరిశిక్షలు రద్దుకావాలి

[6 వ పేజీ తరువాయి]

కృష్ణా జిల్లాలో

బొడ్డపాడు గ్రామ రైతుసంఘ ఆధ్వర్యాన 1-9-43 న జరిగిన సభలో పైన చెప్పిన తీర్మానం ప్యాసు చేయబడింది, సెప్టెంబరు 3 వ తేదీన దివితాలూకా పెదప్రోలుగ్రామంలో జరిగిన బహిరంగ సభలోను, వానపాములలో గ్రామరైతు సంఘ సభలోను వేములపల్లిలో 1 వ, తేదీన అ. భా. రైతు సంఘదినోత్సవ సందర్భంలో జరిగిన సభలోను, 6-9-42 న గుడ్లవల్లేరు గ్రామ యువజన సంఘకార్య నిర్వాహక సభలోను నందిగామ తాలూకాలో తోటరావులపాడు, చింతలపాడు, తుర్లపాడు రైతు సభల్లోను పై విధంగా తీర్మానాలు చేయబడ్డాయి. నందిగామతాలూకా 3 గ్రామాల నుంచి మదాసు గవర్నర్‌కు తంతులు, మహజర్లు పంపబడినవి.

వానపాములనుంచి మదాసు ప్రభుత్వానికి కేంద్రప్రభుత్వానికి మహజర్లు అందజేయబడినవి. కైకలూరు తాలూకాలో 18 గ్రామాలనుంచి 3000 కుపైగా సంతకాలతో మహజర్లు ప్రభుత్వానికి యీ సందర్భంలో పంపబడ్డవి.

అదేవిధంగా నందిగామ తాలూకాలో 10 గ్రామాల నుంచి కయ్యూరు కమ్యూనిష్టు ఉరిశిక్షలను రద్దుచేయాలని టెలిగ్రాములు మహజర్లు పంపారు.

నెల్లూరు జిల్లాలో

కోవూరు తాలూకాలో తలమంచి, పార్లపల్లి మొదలగు 6 గ్రామ యువజన సంఘాలు ఇట్టి తీర్మానాలు చేశారు.

3-9-42 న బిట్రగుంట రైల్వే కార్మికులు రైల్వేకాలనీలో జరిపిన సభలో ఇట్టి తీర్మానమే ఆమోదించారు.

ఇతర జిల్లాలలో

గుంటూరు జిల్లా జూపుడిలోను, విశాఖపట్టణం హార్బరు అండ్ పోర్టు కార్మిక సాధారణ సమావేశంలోను, గంజాంజిల్లాలో పర్లాకిమిడిలోను సభలుజరిపి ఇట్టి తీర్మానాలే చేశారు.

రైతులోకం

పి. డబ్లియు. డి. అధికారుల అన్యాయం

కోవూరు తాలూకా రైతుసంఘ ప్రధాన కార్యదర్శిగారీక్రిందిప్రకటన గావించుచున్నారు.

పురిణి చెరువు కాలవ చెడిపోయి, పది సంవత్సరములనుండి నీరు సరిగా వచ్చుట లేదు. అందు వల్ల, ఆదివరకు రికార్డులో నమోదుచేసిన ప్రకారం సోమవారం ఉదయము నుండి శుక్రవారం ఉదయము వరకు గాక పూర్తి వారం రోజులు నీటి సప్లయి చేస్తూ వచ్చారు. కాని, యీ సంవత్సరం నీరు వారం రోజులు గాక నాలుగు రోజులు మాత్రమే సప్లయి చేయుచున్నారు. ఇందువల్ల 200 ఎకరములు సాగుగాక నిలిచిపోయాయి. శ్రీ నూకలపాటి బైరాగి రెడ్డిగారు ఈ విషయమై ఇంజనీయరుగారితో సంప్రతించినప్పటికీ అధికారులు వారం రోజులు నీటి సప్లయి చేయుట లేదు. ఇంతేగాక మా గ్రామానికి రావలసిన దామాషా నీరు సహితం సప్లయి చేయబడక, రైతులకు హెచ్చునష్టం వచ్చుచున్నది; కాబట్టి లోగడ 5 సంవత్సరముల మాదిరిగా నీటి సప్లయి వారంరోజులూ యిప్పించుట అధికారుల కర్తవ్యం.

జమిందారు దౌర్జన్యం

బెజవాడ తాలూకా కుంటముక్కల జమీందారు పాలు పద్ధతిని తొలగించి శిస్తు పద్ధతిని ప్రవేశపెట్టక, రైతుల మొరను పెడచెవిని పెడుతున్నాడు. అందుపై రైతులు సబ్ కలెక్టరుకు పాలు పద్ధతిని తొలగించవలసినదిగా పిటీషను చేసుకున్నారు, ఈ క్రోధముచే జమీందారు పశువులను ఫారెస్టుకు పోనివ్వకను, ఎ.రిజర్వులో వున్న పోరంబోకులకు, డొంకలకు పుంతలకు పోనివ్వక నిర్బంధము చేయుచును, రైతులచే తెల్ల కాగితములపై సంతకములు పెట్టించుకొనుచున్నాడు. ఈ నిర్బంధాలను తొలగించవలసిందని, ప్రభుత్వమును కోరుచు రైతులు 1-9-42 వ తేదీని శ్రీ లంకా వీర రాఘవయ్య గారి అధ్యక్షతను సమావేశమై తీర్మానించారు,

దివి తాలూకా

5-9-42 వ తారీఖున కోనేరు సత్యనారాయణగారి అధ్యక్షతకు దివి తాలూకా రైతు సంఘ వర్కింగ్ కమిటీ చల్లపల్లిలో సమావేశమై ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని ఖండించుతూ: అరాజక చర్యలవల్ల ప్రయోజనంలేదని తెలియజేస్తూ, జాతీయైక్యతకు రైతులు కృషి చేయవలసిందని హెచ్చరించింది. 15 వ తేదీ నుండి అ. భా. రైతు సంఘ తీర్మానాన్ని తాలూకాలో ప్రచారం గావించటానికి 3 దళాలు నియమించబడ్డాయి. కాజ ఫిర్కాకు కొల్లి సీతా రామయ్యగారు, చల్లపల్లి ఫిర్కాకు గుత్తికొండ కోదండ రామయ్యగారు, దివి సీమకు చల్లపల్లి సూర్యకోటి ప్రకాశరావుగారు దళాధిపతులు.

బెజవాడ తాలూకా

7-9-42 వ తారీఖున శ్రీ కిలారు శివరామ కృష్ణయ్యగారి అధ్యక్షతను బెజవాడలో సమావేశమైన బెజవాడ తాలూకా రైతు సంఘ వర్కింగ్ కమిటీ ప్రచారక దళాలను నియమించింది. మైలవరం ఫిర్కాకు అయ్యావు వెంకట కృష్ణయ్యగారు, కొండపల్లి ఫిర్కాకు తాతినేని రామకోటయ్యగారు, కంకిపాడు ఫిర్కాకు ఎలమంచిలి పరంధామయ్యగారు, వల్లూరు ఫిర్కాకు గన్నే గంగాధరరావుగారు దళ నాయకులు.

ఆరోజునే సమావేశమైన సాధారణ సమావేశంలో పై తీర్మానము ఆమోదించబడింది. కంకిపాడు, వల్లూరు దళాలు ఏకమై ప్రచారం చేయవలసిందిగా తీర్మానించబడింది. కయ్యూరు రైతు నాయకుల ఉరి శిక్షను రద్దుచేయవలసిందని ప్రభుత్వాన్ని కోరుచూ మరొక తీర్మానం చేయబడింది.

నందిగామ తాలూకా

5—9—42 వ తేదీని నందిగామ తాలూకా రైతు సంఘ కార్య నిర్వాహకవర్గం శ్రీ చింతమనేని శివలింగయ్యగారి అధ్యక్షత క్రింద సమావేశమై కాంగ్రెసు నాయకులను విడుదల చేసి ప్రభుత్వం జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించవలెననీ, ప్రజలు ఉద్రేకపూరితులై అరాజక చర్యలకు దిగవద్దనీ తీర్మానించబడెను, ఫిర్కాలలో ప్రచార దళముల నేర్పాటు చేయుటకు 5 గురు గల ఉప సంఘాన్ని నియమించారు.

తోట్లవల్లూరు

1-9-42 వ తారీకున గ్రామ రైతు యువజన సంఘాల యాజమాన్యమున బహిరంగ సభ జరిగెను. గన్నే బసవరావుగారు అధ్యక్షత వహించారు, మంగళాపురంలో జమిందారు దౌర్జన్యాన్ని గురించి కయ్యూరు రైతు నాయకులకు విధించిన ఉరి శిక్షలను గురించి గన్నే గంగాధరరావుగారు వుపన్యసించారు.

యువజనులకు హెచ్చరిక

కృష్ణాజిల్లా యువజనసంఘ ఆర్గనైజరు తాతినేని సూర్యప్రకాశరావుగారిలా ప్రకటిస్తున్నారు—

యువకులు తమ శరీరబలాన్నీ, విజ్ఞానాన్నీ అభివృద్ధి చేసుకొనే అవకాశాన్ని యిచ్చుటకు అక్టోబరులో గుడివాడ తాలూకా స్పోర్ట్సుపందెములు నడుపబడతాయి. నవంబరులో జిల్లా స్పోర్ట్సుపందెములు నడుపబడతాయి. ఈక్రింది వాటిలో పందెములు జరుగును. సైకిలు తొక్కుట (స్పీడ్); ఈత; పదవతోయుట; లాంగ్‌జంప్; హైజంప్; పోల్‌జంప్; 100 గ॥ హార్డిల్సు; ½ మైలు అడ్డదిడ్డాలపరుగు; 4 ఫర్లాంగుల రిలేరేస్; క్రికెట్ బంతి విసరుట; గుండు విసరుట; చెడుగుడు; ½ మైలు పరుగు; వాలీబాల్; టగ్-అఫ్-వార్; బరువు నెత్తుట; జంటపరుగు మొదలైనవి. వీటిలో యువకులు తరిఫీదు పొందటానికి ఈ నెల 15 వ తారీఖు నుంచి పామర్రులో స్పోర్ట్సుట్రైనింగ్‌క్యాంపు నడుపబడుతోంది. యువకులీ అవకాశాన్ని వినియోగించుకోవలెనని కోరుచున్నాను.

గుంటూరు జిల్లా

మహిళావిజ్ఞాన శిబిర ఆర్గనైజింగు కమిటీ వా రిట్లు వ్రాయుచున్నారు.

గుంటూరు జిల్లా మహిళా విజ్ఞాన శిబిరం ది 17-8-42 నుండి ది 5-9-42 వరకూ జరుగుతుందని యిదివరలో ప్రకటించాం. కాని గుంటూరు జిల్లాలో ది 12-8-42 నుండి రాకపోకల సౌకర్యాలు కట్టుబడిపోవుటచే అట్లు సాధ్యపడలేదు. అనివార్యంగా శిబిరం తెరచే తేదీ వాయిదా వేయబడినది. తపాలా రాకపోకలు సహితం సక్రమంగా లేకపోవుటచే సకాలంలో అట్లు ప్రకటించ లేకపోయాం.

రాజకీయ ఇబ్బందుల కారణంగా యీ శిబిరం ఏ తేదీనుండి ప్రారంభించబడేదీ, యింకా నిర్ణయించలేదు. సాధ్యమైనంత త్వరలో శిబిర ప్రారంభం చేయడానికి సర్వప్రయత్నాలు చేస్తాము. మహిళా విజ్ఞానంయెడ అపారశ్రద్ధ జూపి, శిబిర నిర్వహణకు విరాళాలిచ్చిన పెద్దలకు మాకృతజ్ఞత తెలుపుతూవారు పైవిషయం గుర్తించవలెనని ప్రార్థిస్తున్నాం.

నాల్గునెలల్లో 73 జర్మన్ డివిజన్ల నష్టం

ప్రపంచయుద్ధసమీక్ష

కామ్రేడ్ తుమ్మల వెంకటరామయ్య

స్టాలిన్‌గ్రాడ్ రంగంలో 8 వ తేదీ నుండి యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చింది. స్టాలిన్‌గ్రాడ్‌కు ఉత్తరంగా డాన్‌నదిమీద "కాచలినో"కును, వాల్గానదిమీద "దుబోవ్కా"కును మధ్యగా జర్మన్ల ఉత్తరపు దాడి సాగుతోంది. ఈ మధ్య వాయువ్య భాగంనుండి, నైఋతిభాగం నుండి చేస్తున్న దాడులేగాక తిన్నగా పశ్చిమం నుండికూడ, జర్మన్లు దాడి ప్రారంభించారు. కాల్చనుండి డాన్-వోల్గా నదులను కలిపే కాలువవద్ద, జర్మనులు భేదించారు. ఈ గండిని పెద్దచేయడానికి జర్మనులు ప్రయత్నించుచున్నారు.

డాన్ నదిని కలిసే పర్‌ఖో నది ముఖ్య ద్వారాన జర్మనులు ఆత్మరక్షణ యుద్ధం చేస్తున్నట్లు ఒక వార్త. దీని అర్థం క్లెట్స్కాయాకు పడమరగా సోవియటు సైన్యాలు నాజీ సైనికులపై యెదురు దాడి సాగించారన్నమాట. క్లెట్స్కాయాలో పోరాడే సైన్యాలు, స్టాలిన్‌గ్రాడ్ చుట్టూవున్న సోవియటు సైన్యాలతో ఎట్టి సంబంధం లేకుండానే పోరాడుతున్నాయి. మాస్కోనుండి రైలుమార్గం ద్వారా వీటికి సప్లయిలు వచ్చే అవకాశం వుంది.

నైఋతి భాగంనుండి వచ్చే జర్మన్ల ధాటిని గూడ సోవియటు సైన్యాలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాయి. దాడులు, తిరుగు దాడులు, మళ్ళీ దాడులు యీ విధంగా యెడతెరిపి లేకుండా యుద్ధం సాగుతోంది. రెడ్ స్టార్ యిలా వ్రాసింది. "ప్రతి జర్మను దాడిని యెదురు దాడితో రష్యనులు యెదుర్కొంటున్నారు. అలాగే రష్యనుల దాడులను జర్మనులు ఎదుర్కొంటున్నారు. శత్రువును దోల్చా కొట్టించగల్గిన (ఔట్‌మెనొవర్) పక్షానికి జయం లభించనున్నది."

మార్షల్ టిమోషెంకోకు సహాయంగా రిజర్వు సైన్యాలు వచ్చి పడుతున్నాయి; "రష్యన్ రిజర్వు సైన్యాల అంతులేని ప్రవాహం వచ్చి పడుతోంది" అని రెడ్ స్టార్ వ్రాసింది. అటు జర్మన్-ఇటాలియన్ సైన్యాలు గూడ కొత్తగా వచ్చి చేరుతున్నాయి.

స్టాలిన్ గ్రాడ్‌ను శక్తినంతా ధారవోసి రక్షించుకొనే దృఢ నిశ్చయంతో రెడ్ ఆర్మీ వుంది. నేషనల్ బ్రాడ్‌కాస్టింగు కంపెనీ (అమెరికా) మాస్కో విలేఖరి యిలా వ్రాస్తున్నాడు. "స్టాలిన్‌గ్రాడ్‌ను రక్షించే యోధులలో సెబాస్టపూల్‌లాగ పోరాడాలనే భావం వ్యాపించివుంది. స్టాలిన్‌గ్రాడ్ పట్టణ సమీపాన జర్మనుల మృత సంఖ్యను రోజు రోజూ హెచ్చిస్తూ చివరిదాకా రెడ్ఆర్మీ పోరాడుతుంది" స్టాలిన్‌గ్రాడ్‌లోని పారిశ్రామిక ఫ్యాక్టరీలన్నిటినీ ఖాళీ చేస్తున్నారు. స్టాలిన్‌గ్రాడ్‌లాంటి ప్రసిద్ధ టాంకులను నిర్మించే ఫ్యాక్టరీ యురల్స్‌లో తయారయినదని ఒక వార్త. స్టాలిన్‌గ్రాడ్‌లోని ప్రతి యింటినీ ఒక కోటగా మార్చుతున్నారు.

నొవొరొసిస్క్ పతనం

ఇక కాకాసస్ పరిస్థితి. అమోఘశౌర్యంతో ఇన్నినాళ్లూ రక్షించుతూవచ్చిన నొవొరొసిస్క్‌ను సోవియట్ సైన్యాలు ఖాళీచేశాయి. సెబాస్టపోల్ పతనం తర్వాత ఇది తీవ్రమైన నష్టం. ఈ రేవు అన్ని కాలాల్లోను నౌకా యానానికి వీలుగా వుంటుంది. నొవొరొసిస్క్ పతనం తీవ్రనష్టమైనా ఇంతటితోనే నల్లసముద్ర నౌకా దళానికి స్థావరం లేకుండా పోలేదు. ట్వాప్సీవంటి చిన్న రేవే గాక, ముఖ్యమైన 'బాటం' రేవుంది. బాటంనుండి, బాకూకు నూనెసప్లై అయే మార్గం వుంది. ఇంతేగాక, బాటంనుండి టిఫ్లిస్ ద్వారా, ఇరాన్‌లోని 'టాబ్రిజ్' తో ఒక మార్గం కలుపబడింది. బ్రిటిషు సహాయం ఈ ప్రాంతాలకు ఇరాన్ నుండి రావడానికి అవకాశంవుంది.

మోజ్‌డాక్ ప్రాంతంలోకూడ యుద్ధ తీవ్రత ఏమీ తగ్గలేదు, గ్రోజ్నీకి 50 మైళ్ళలో జర్మను సైన్యాలు నిలచాయి. టెరెక్ నదిని దాటిన జర్మను సైన్యాలను సోవియట్ సైన్యాలు నిర్మూలించుతూనే వున్నాయి. పర్వత మార్గాలను అడ్డుగొట్టడానికి, సోవియట్ బాంబర్లు బాంబులు వేస్తున్నాయి. ఛిన్నాభిన్నమై మంచు గడ్డలు రహదారులను పూడ్చివేస్తున్నాయి. సోవియట్ విమానాలు శత్రువును క్రూరంగా ఎదుర్కొనుటయేగాక, అడవులను తగలబెట్టి పొగతో ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. టెరెక్ నదిమీద కొన్ని స్ట్రాటిజికల్ స్థానాలను తిరిగి సోవియట్ పట్టుకొంది.

మధ్యరంగంలో

వొరొనెజ్‌కు దక్షిణాన, డాన్‌నది పశ్చిమ తీరాన, సోవియట్ సైన్యాలు, శత్రుశ్రేణులను భేదించాయి. దీని నెదుర్కొనడానికిగాను క్రిందటి గురువారం జర్మన్లు తిరుగుదాడులు సాగించారు. 250 దాకా విమానాలుకూడా ఉపయోగించారు. కాని ఫలించలేదు. రెజెవ్‌వద్ద కూడ, ఇదివరకుకంటె తీవ్రంగా సోవియట్ సైన్యాలు దెబ్బగొట్టాయి.

లెనిన్‌గ్రాడ్ రంగం

ఈ వారం లెనిన్‌గ్రాడ్ రంగంలో కూడ సోవియటు యెదురు దాడులు సాగించింది. లెనిన్‌గ్రాడ్‌కు తూర్పున యీ యెదురు దాడి సాగింది. 15 మైళ్ళ తూర్పునవున్న ఒక ప్రదేశం చేరగల్గింది. ష్లసెల్‌బర్గుకు దక్షిణానవున్న "సిన్యావినో" నగరానికి పశ్చిమాన యుద్ధం జరుగుతోంది, కొన్ని ప్రదేశాలను సోవియటు తిరిగి ఆక్రమించుకొంది.

ఈ విధంగా సోవియటు సైన్యాలు అన్ని రంగాలలోను జర్మన్ హంతకులకు తగిన బుద్ధి చెబుతున్నాయి. గత నాల్గు నెలలలోను (మేనుండి ఆగస్టు నెలాఖరుకు) జర్మనులు 73 డివిజన్ల సైన్యాలను నష్టపడ్డారు. ఇంకా 21 జర్మను డివిజన్లలో 100 కి 40 నుండి 60 దాకా నాశనమయ్యారు. ఈ నెల 10 వ తేదీన సోవియటు ఇన్ఫర్మేషన్ బ్యూరో ఈ లెక్కలను యిస్తూ యీ క్రింది విధంగా ఉద్బోధించింది. "గత యుద్ధాలలో, శత్రు సైన్యాలలో తగు భాగాన్ని రెడ్ఆర్మీ సర్వనాశనం చేసింది. కొలది కాలంలో హిట్లర్ యొక్క, అతని తొత్తులయొక్క, మిగతా సైన్యాలకు గూడా అలాంటి సిగ్గుమాలిన చావే పడుతుంది. సోవియటుపై దండెత్తిన ప్రతి జర్మనీవాడికి, హంగేరీవాడికి, రుమేనియావాడికి, ఇటలీవాడికి, స్లోవకు జాతివాడికి, ఫిన్నిష్‌వాడికి, ఒక తుపాకీ గుండు దెబ్బనూ, ఆరడుగుల స్మశాన భూమినీ, సోవియటు ప్రజలు సప్లయి చేయగలరు."

జర్మనీపై విమాన దాడులు

గత వారం మెయిస్కీ హెచ్చరికను, సోవియటు వైమానికులు బాగా పాటించుతున్నారు. మరల బెర్లిన్, కొయినిగ్సుబర్గుల పైన, తూర్పుజర్మనీ పైనవిమానదాడి జరిపారు, సోవియటు వైమానికులు ఒక సభలో ఈవిషయమై చర్చించారుకూడ. రాయల్ ఎయిర్ ఫోర్సుకూడ డూయిస్‌బర్గు, ఫ్రాంక్‌ఫర్టులను బాంబుచేసింది.

విమాన దాడులవల్ల కొంత ఫలితమున్నా సోవియటుపై భారాన్ని తక్షణం తగ్గించలేదు. ఇందుకు రెండవ రంగం అవసరం. ఆక్రమిత యూరప్‌లోను, రష్యాలోను అసంతృప్తి అచ్చటచ్చట రగుల్కొంటుంది. ఒడెస్సాలో ఇంకా గెరిల్లా యుద్ధాలు సాగుచున్నవని వార్త. లక్జెంబర్గును జర్మను ప్రభుత్వంలో కలిపివేసుకొన్నందుకు జనరల్ స్ట్రైక్ జరిగింది. ఇలాంటి అసంతృప్తి అగ్నికణాలను మహా జ్వాలగా మార్చగల్గేది రెండవ రంగాన్ని తెరవడమే.

రెండవ రంగం

క్రాని ప్రజలెంత ఆందోళన గావించినా 1942 లో రెండవరంగాన్ని తెరిచేటట్లు కన్పించుట లేదు. అందుకు, ఈ మధ్య రూజ్‌వెల్టు, హారిమను, చర్చిల్ ప్రసంగాలే సాక్ష్యం. "యూరప్ యుద్ధ భూములమీదనే జర్మనీ అధికారాన్ని నాశనం చేయాలి," అని రూజువెల్టు అంగీకరించినా, "కనీసం డజన్ ప్రదేశాల నుండి దాడి సల్పవచ్చునని" చెప్పినా, రెండవ రంగం ఈ సంవత్సరమే ప్రారంభమవుతుందని చెప్పడంలేదు. అతని ఉపన్యాసాన్ని వ్యాఖ్యానిస్తూ, అలాంటి దాడి 1943 లో జరగవచ్చునని అమెరికను విలేఖరులు వ్రాస్తున్నారు.

"అవసరమైతే, రష్యన్లు, తమ స్వంత సాధన సంపత్తితో, ఒంటరిగా పోరాడుతారు." అని ఇటీవల స్టాలిన్‌తో చర్చించిన హారిమన్ అన్నాడు. రెండవ రంగం ఏర్పరచనందుకు సోవియట్‌లో బ్రిటన్, అమెరికాలపై అసంతృప్తి వున్నట్లు చర్చిలే అంగీకరించుచున్నాడు.

"రష్యాపై భారాన్ని తగ్గించడానికి మనం (బ్రిటన్) గాని, అమెరికా గాని తగిన కృషి చేసినట్లు రష్యన్లు భావించడం లేదని చెప్పగలను."

సైంధవులు

తక్షణం, రెండవ రంగం తెరవాలని, ఇండియాకు స్వాతంత్రం ఇవ్వాలని, ప్రపంచ ప్రజల కోరిక. ఇవొక సక్రమమైన పోరాట రూపం దాల్చకుండా, లేబర్ పార్టీ నాయకత్వం (సామ్రాజ్యవాదానికి అమ్ముడుపోయిన అట్లీ, సిట్రీన్, క్రిప్సు ముఠా) సైంధవుల లాగా అడ్డుపడుతున్నారు. బ్రిటిషు ట్రేడ్ యూనియన్ కాన్ఫరెన్సులో, పైవిషయాన్ని గురించిన తీర్మానం ఓడిపోయేటట్లు ఈ ముఠా చేయగల్గింది.

లండన్‌లోని 26 యుద్ధ ఫ్యాక్టరీల ప్రతినిధులు ఒక రాయబార వర్గాన్ని చర్చిలువద్దకు, రెండవ రంగం తెరవాలని పంపుతున్నారు. ఇది మామూలు కార్మికుల మనోధోరణిని ప్రదర్శించుతోంది.

ఈజిప్టు - టర్కీ

ఈమధ్య రొమెల్ దాడిని విమర్శించుతూ టైమ్సుపత్రిక ఇలా వ్రాసింది. "ఈ మధ్య జరిగిన ఘటనలు బ్రిటనుకు గొప్ప విజయమని భావించడం క్షేమకరమైనవిషయంకాదు." బ్రిటిషు సామ్రాజ్యవాదుల ధోరణి ప్రపంచ ప్రజలలో నిస్సహాయతా భావాన్ని రేకెత్తించడమేగాక, టర్కీవంటి దేశాలు జర్మనీకి లొంగునట్లు ప్రోత్సహిస్తాయి. టర్కీకి వెళ్ళిన వెండెల్ విల్కీ, లొంగిపోవద్దని చెప్పడానికే వెళ్ళివుంటాడు. డైలీమైల్ పత్రిక వ్యాఖ్యానం దీనిని బలపరచుతోంది. "మిత్ర రాజ్యాల అంతిమ విజయాన్ని గురించి టర్కీకి నచ్చచెప్పవలసిన అవసరం లేదు" అని ఈపత్రిక వ్రాసింది.

ఇతర రంగాలు

మెడగాస్కర్ పశ్చిమతీరానమరల బ్రిటన్ దాడి సాగించింది. చైనాలో కిన్హ్వాను చుట్టుముట్టి చైనాసైన్యాలు పోరాడుతూనేవున్నాయి. న్యూగినియాలో మోర్స్బే రేవుకు 44 మైళ్ళ దూరాన వున్న "ఎఫొగి"ని జపాను చేరింది.

ఇటు రొమెల్ చొచ్చుకవచ్చే భయం, అటు జపాను దండయాత్రా భయం, మనకు తగ్గలేదు. సామ్రాజ్యవాదులగు చర్చిల్ ప్రభృతులు కల్పించే నిస్సహాయతనుండి బయటపడాలంటేజాతీయైక్యతేమార్గం. జాతీయైక్యతద్వారా జాతీయ ప్రభుత్వాన్ని గుంజుకొన్ననాడు, జపానును సాయుధులమై యెదుర్కొన్ననాడు, వీర సోవియటు - చైనాలవలె మన మూ యీ అంధకార ప్రపంచానికి వెలుగునిచ్చే దివ్య తారగా వెలగగలం. అట్టి కీర్తిపొందే భాగ్యం భారతీయులకు కలదని ఋజువు చేయవద్దా?

14—9—42.

గుడివాడ తాలూకా యువజన సంఘం.

ది 7-9-42 న గుడివాడ తాలూకా యువజన సంఘ కార్య నిర్వాహక వర్గం సమావేశమై క్రింది తీర్మానాలు గావించిరి.

1. అక్టోబరు 21 వ తేదీనుండి 24 వరకు ఒలెంపిక్ పందెములూ, 25 వ తేదీన మహాసభ జరుపుటకు తీర్మానించడమైనది.

2. కె. రాఘవరావు, జొన్నగడ్డ రాఘవయ్య, సజ్జ కోటేశ్వరరావుగార్లను గేమ్సుకమిటీగా నియమించబడ్డారు.

3. అక్టోబరు 5 వ తేదీలోగా గ్రామ సంఘాలు నూతన సభ్యులను చేర్పించి, 15 లోగా గ్రామసంఘాల ఎన్నికలు జరుపబడవలెను.

Published by Katragadda Rajagopala Rao and Printed by The Popular Printers, Governorpet - Bezwada.

END OF ISSUE